@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
శనివారం
19 సెప్టెంబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS
మన మీ..
# వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
సంపుటి : 02
సంచిక :78
పేజీలు : 12 వెల : 5/-




PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE |

## ఆర్టీసీలో ఎన్నికల
# నగారా



- గుర్తింపు సంఘాల ఎలక్షన్ షెడ్యూల్ విడుదల
- ఎనిమిదేళ్ల నిరీక్షణ తర్వాత టీజీఎస్ఆర్టీసీలో గుర్తింపు సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది
- ఈనెల 21 నుంచే ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుండగా అక్టోబర్ 9న ఎన్నికలు, అక్టోబర్ 17న ఫలితాలు విడుదల కానున్నాయి.

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో (టీజీఎస్ఆర్టీసీ) మరోసారి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలకు రంగం సిద్ధమైంది. కార్మికులు ఎనిమిదేళ్లుగా ఈ ఎన్నికల కోసం ఎదురుచూస్తుండగా ఎట్టకేలకు షెడ్యూల్ ఖరారైంది. ఈ మేరకు కార్మిక శాఖ జాయింట్ డైరెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఈ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 21 నుంచే ఎన్నికల ప్రక్రియ - మిగతా 11లో



## జమ్మూకశ్మీర్‌లో
# ఉగ్ర ముఠా గుట్టురట్టు

- లష్కరే తోయిబా ఉగ్రవాదులకు సహకరించిన ముగ్గురు నిందితులు అరెస్ట్
- లష్కరే తోయిబా ఉగ్రవాదులకు ఆశ్రయం, సహాయం అందించిన నిందితులు
- వారిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్న అధికారులు

## మాకు మరో 9.56 లక్షల ఇళ్లు
# కేటాయించండి

- కేంద్రమంత్రిని కోరిన సీఎం రేవంత్‌రెడ్డి
- కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిసిన సీఎం రేవంత్‌రెడ్డి
- సీఎం వెంట మంత్రులు పొంగులేటి, తుమ్మల, సీఎస్ సంజయ్ జాజు ఉన్నారు
- తెలంగాణకు 2 లక్షల ఇళ్లు కేటాయించినందుకు సీఎం కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు
- తెలంగాణకు 2 లక్షల పీఎంఏవైజీ ఇళ్లు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రానికి మరో 9.56 లక్షల ఇళ్లు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో కేంద్రమంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కలిశారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల, సీఎస్ సంజయ్ జాజు ఉన్నారు. తెలంగాణకు 2 లక్షల ఇళ్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి శివరాజ్?సింగ్?కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్? యోజన పథకంలో భాగంగా రాష్ట్రానికి తొలి విడతలో 2 లక్షల ఇళ్లను కేటాయించిన సంగతి తెలిసిందే. తెలంగాణలోని 11.56 లక్షల పేద కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయాలని సీఎం గతంలో కేంద్రానికి విజ్ఞప్తి చేయగా, 2 లక్షలు మంజూరు అయ్యాయి. మిగిలిన 9.56 లక్షల ఇళ్లు కేటాయించాలని శివరాజ్‌సింగ్‌ను సీఎం కోరారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంపై - మిగతా 11లో

## 22ఏ భూముల
# సమస్యలకు చెక్!

- హైలెవల్ కమిటీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- 22ఏ భూములతో పాటు పలు భూ సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఈ మేరకు సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్‌కుమార్ నేతృత్వంలో హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది.
- జీవో నంబర్118 కింద అందిన దరఖాస్తులను నెల రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ



## నందిగ్రామ్ ఉపఎన్నికల్లో 'దీదీ'కి షాక్

- బరిలో నుంచి తప్పుకున్న అభ్యర్థి
- కాంగ్రెస్‌కు మద్దతు
- బంగాల్ రాజకీయాల్లో ఊహించని పరిణామం
- నందిగ్రామ్ అసెంబ్లీ ఉపఎన్నిక బరిలో నుంచి తప్పుకున్న మమతా వర్గం అభ్యర్థి
- నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడానికి ఒక్క రోజు ముందు నామినేషన్ ఉపసంహరణ





## మోదీకి యూఏఈ అధ్యక్షుడు ఫోన్

- బర్త్‌డే విషెస్ చెప్పి పశ్చిమాసియా పరిణామాలపై చర్చ!
- ప్రధాని నరేంద్ర మోదీ 76వ పుట్టిన రోజు సందర్భంగా ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపిన యూఏఈ అధ్యక్షుడు
- పశ్చిమాసియా పరిణామాలు సహా ఇతర అంశాలపై ఇరువురు నేతల చర్చ



## ఓటు చోరీ.. అధికారం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ

- ఈసీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు
- టీఎంసీ పార్టీ గుర్తును వాడొద్దని మమతా బెనర్జీ వర్గాన్ని ఆదేశించిన ఈసీ
- తీవ్రంగా ఖండించిన రాహుల్ గాంధీ
- "మొదట శివసేన, ఆ తర్వాత ఎన్‌సీపీ, ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్.



## దానం నాగేందర్‌కు హైకోర్టులో చుక్కెదురు

- ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు
- ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు
- ఈ విషయంలో స్పీకర్ నిర్ణయాన్ని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తప్పుపట్టింది
- అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు రద్దు చేసింది.

# తెలంగాణపై ఎల్‌నినో ప్రభావం

- సాగునీటి కంటే తాగునీటికి తొలి ప్రాధాన్యం
- తాగునీటికి తొలి ప్రాధాన్యమిస్తున్నామని ప్రభుత్వం స్పష్టీకరణ
- ఎల్‌నినోపై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ
- రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందని, వర్షాభావ పరిస్థితులు కనిపిస్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఎల్‌నినోను సమర్థంగా ఎదుర్కొనేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.



హైదరాబాద్

రాష్ట్రంపై ఎల్‌నినో తీవ్రస్థాయిలో ప్రభావం చూపుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాలు లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతోందని తెలిపారు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా తాగునీటికి తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టంచేశారు. ఇలాంటి కీలక సమయంలో కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందని అసెంబ్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. ఎల్?నినోపై ప్రభుత్వం అసెంబ్లీలో సల్పకాలిక చర్చ చేపట్టింది. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి, దేశ వ్యవసాయ రంగానికి జీవనాధారమైన నైరుతి రుతుపవనాలపై ఎల్?నినో ప్రభావం ఉందని చెప్పారు. ఈ పరిస్థితుల దృష్ట్యా ఏ పంటలు వేస్తే బాగుంటుందో రైతులకు ముందుగానే తెలియజేశా మన్నారు. వర్షాలు పడక శ్రీశైలం, నాగార్జున సాగర్‌లో గతేడాది - మిగతా 11లో



## పాక్ ఎప్పుడూ వంకర మాటలే మాట్లాడుతుంది

- ఇస్లామాబాద్ చేసిన ఆరోపణలను ఖండించిన భారత్
- పాక్ నౌక ప్రమాదకర రీతిలో దూసుకురావడం వల్లే ప్రమాదం జరిగిందన్న విదేశాంగ శాఖ
- 1991 ద్వైపాక్షిక ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘించిందని వ్యాఖ్య

## సంపాదకీయం

# పొంచి ఉన్న హిమముంపు

హిమాలయాలు ఒక విశాలమైన సహజ జల వ్యవస్థ. దీని కారణంగా ప్రవహిస్తున్న నదులు దక్షిణాసియాలోని వందల మిలియన్ల కొద్దీ ప్రజలకు జీవనాధారంగా ఉన్నాయి. హిమానీనదాలు వేగంగా కరుగుతుండటం, అలా కరిగిన నీటితో ఏర్పడిన సరస్సులు, అస్థిరంగా మారుతుండటం, మరోవైపు పర్వత ప్రాంతాలపై పర్యవేక్షణాలోపం కారణంగా హిమాలయాలు ప్రమాదకర దశకు చేరుకుంటున్నాయని తాజా పరిశోధన తెలిపింది.నేపాల్, టిబెట్‌లో 1,300 మందికి పైగా ప్రాణాలు కోల్పోయి, భారీ విధ్వంసం సంభవించిన వరదల తర్వాత ఈ వివరాలు వెలుగులోకి వచ్చాయి. హిమాలయ పర్యావరణ వ్యవస్థలో వేగంగా వస్తున్న మార్పుల కారణంగా ఏ స్థాయిలో ముప్పు పెరుగుతోందో ఈ పరిశోధనా ఫలితాలు తెలిపాయి.గ్లోబల్ కన్సల్టెన్సీ సిస్టమిక్ రిపోర్ట్ ప్రకారం, హిమాలయాల్లోని హిమానీనదాలు దశాబ్దం కిందటితో పోలిస్తే ఇప్పుడు 65 శాతం వేగంగా ద్రవ్యరాశిని కోల్పోతున్నాయి. ఈ నివేదికను ఇంటిగ్రేటెడ్ మౌంటైన్ ఇనిషియేటివ్ రూపొందించింది. దీనికి ఐసీఐఎంవోడీ, జీబీ పంత్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ ఎన్విరాన్‌మెంట్ సాంకేతిక సహకారం అందించాయి. హిమాలయ–కారాకోరం ప్రాంతంలో 40వేల హిమానీనదాలు ఉన్నట్లు అంచనా వేయగా, వాటిలో కేవలం 21 హిమానీ నదాలను మాత్రమే నిరంతరం,సమగ్రంగా పర్యవేక్షిస్తున్నారని రిపోర్టు చెబుతోంది. ఈ పర్యవేక్షణ లోటు ఆందోళన కలిగించే విషయమే. ఎందుకంటే హిమాలయాల భౌగోళిక స్వరూపం వేగంగా మారిపోతోంది.హిమానీనదాలు కరిగి వెనక్కి తగ్గుతున్న కొద్దీ, వాటి వెనుక పెద్ద పెద్ద సరస్సులు ఏర్పడుతున్నాయి. వీటిని రాళ్లు, మంచుతో కూడిన అస్థిరమైన సహజ అడ్డంకులు నిలువరించి ఉంచుతున్నాయి. సమయంలో ఉష్ణోగ్రతలు పెరగడంతో పెర్మాఫ్రాస్ట్ , అంటే శాశ్వతంగా గడ్డకట్టిన నేల క్రమంగా కరిగి అస్థిరంగా మారుతోంది. ఎత్తైన పర్వత వాలు కూడా బలహీనపడుతోంది. దీని వల్ల ఒక ప్రమాదం మరో ప్రమాదానికి దారితీసే అవకాశం పెరుగుతోందని ఈ రిపోర్టు చెబుతోంది. ఈ ముప్పు స్థాయి ఎంత ఉంటుందో భారత్ వద్ద ఇప్పటికే ఆధారాలు ఉన్నాయి.భారత్ భూభాగంలో సుమారు 18 శాతం హిమాలయ ప్రాంతమే ఉన్నప్పటికీ, దేశంలో సంభవించే విపత్తుల్లో దాదాపు 35 శాతం ఈ ప్రాంతంలోనే జరుగుతున్నాయని నివేదిక చెబుతోంది.2025లో భారత హిమాలయ ప్రాంతంలోని అధికప్రమాదం ఉన్న 189 హిమానీనద సరస్సులపై నిర్వహించిన శాస్త్రీయ అంచనా తర్వాత వాటిల్లో 56 సరస్సులను 'అత్యంత ప్రమాదకరమైనవిగా' వర్గీకరించినట్టు జూలైలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు తెలిపింది. భారత హిమాలయ నదీ పరివాహక ప్రాంతాల్లో 10 హెక్టార్లకు పైగా విస్తీర్ణం ఉన్న 2,485 హిమానీనద సరస్సులను కేంద్ర జల సంఘం పర్యవేక్షిస్తోందని ప్రభుత్వం వెల్లడించింది.సహజ ఆనకట్టలను బద్దలుకొట్టుకుని కొట్టి హిమానీనదాలుఒక్కసారిగా పొంగిపొర్లితే ఎంతటి విధ్వంసం జరుగుతుందో హిమాలయాలు ఇప్పటికే చవిచూశాయి.2023లో హిమానీనద సరస్సు ఉప్పొంగి వచ్చిన వరదల కారణంగా సిక్కింలో కనీసం 70 మంది చనిపోయారు. రహదారులు, వంతెనలు, జలవిద్యుత్ ప్రాజెక్టులు ధ్వంసమయ్యాయి. 2021లో ఇలాంటి విపత్తు కారణంగా రిషిగంగా, ధౌలిగంగా లోయల్లో భారీ వరదలు సంభవించి 200 మందికిపైగా మరణించారు.అయితే హిమాలయాల నుంచి పొంచి ఉన్న ప్రమాదం ఇలాంటి భారీ వరదలకే పరిమితం కాలేదు.ఈ శతాబ్దం మధ్య నాటికి చాలా హిందూ కుష్ హిమాలయ నదీ పరీవాహక ప్రాంతాల్లో 'పీక్ వాటర్' ఏర్పడుతుందని ఐసీఐఎంఓడీ పేర్కొంది. అంటే, హిమానీనదాలు కరిగే కొద్దీ నదుల్లోకి చేరే నీటి పరిమాణం ఒక దశలో గరిష్ఠ స్థాయికి చేరుతుంది. ఆ తర్వాత హిమానీనదాలు మంచు ద్రవ్యరాశిని కోల్పోతూ పోవడంతో ఆ నీటి ప్రవాహం క్రమంగా తగ్గడం మొదలవుతుంది.హిమాలయాలపై ఆధారపడటం వల్ల ఆర్థికంగా ఎంత ప్రమాదకరమో ఈ కొత్త పరిశోధన స్పష్టం చేస్తోంది.హిమాలయాల నుంచి లభించే నీరు భారత జీడీపీలో దాదాపు 20 శాతానికి ఆధారంగా ఉందని నివేదిక అంచనా వేసింది. గోధుమ, వరి, టీ సాగుతో పాటు జలవిద్యుత్, తీర్థయాత్రల ఆధారిత ఆర్థిక కార్యకలాపాలకు ఈ నీరే కీలకంగా ఉందని తెలిపింది."హిమాలయాలు మన భూమికి మూడో ధ్రువం లాంటివి, ఆర్కిటిక్ లేదా అంటార్కిటికా ధ్రువంలా కాకుండా ఇక్కడ కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నారు" అని ఆర్థికవేత్త లార్డ్ నికోలస్ స్టెర్న్ అన్నారు.ఇది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కీలకమైన మౌలిక వసతులతో ముడిపడి ఉంది," అని ఆయన అన్నారు. అయితే వాటికి ఆధారంగా ఉన్న పర్యావరణ వ్యవస్థ "పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయే కీలక దశకు చేరువవుతోంది" అని ఆయన హెచ్చరించారు.హిమాలయల్లో హిమానీ నదాల కరుగుదలకు బ్లాక్ కార్బన్ దాదాపు మూడోవంతు కారణమని సిస్టమ్‌ఐక్యూ పరిశోధన అంచనా వేసింది. ఇందులో అధిక భాగం మైదాన ప్రాంతాల్లోని ఇటుక బట్టీల నుంచి వెలువడుతోంది. మంచు, హిమానీనదాలపై పేరుకునే ఈ మసి ఎక్కువ సూర్యకాంతిని గ్రహించడం వల్ల అవి మరింత వేగంగా కరుగుతాయి.ప్రపంచవ్యాప్తంగా వెలువడే గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలతో పోలిస్తే, బ్లాక్ కార్బన్ కాలుష్యాన్ని తగ్గించడం భారత్, పొరుగు దేశాలు నేరుగా చర్యలు తీసుకోగల అంశం అని నివేదిక పేర్కొంది."హిమాలయాలు ఒక కీలక మలుపు దశకు చేరుకుంటున్నాయి. లక్షలాది మంది ప్రజల ప్రాణాలు, జీవనోపాధి ఇప్పుడు ప్రమాదంలో ఉన్నాయి," అని సిస్టమ్‌ఐక్యూ సీనియర్ డైరెక్టర్, నివేదిక ప్రధాన రచయిత అరుషి చోప్రా అన్నారు. "హిమానీనదాలు పదేళ్ల క్రితం కంటే ఇప్పుడు మరింత వేగంగా కరుగుతున్నాయి" అన్నారు. బ్లాక్ కార్బన్ కాలుష్యాన్ని తగ్గించడం, హిమానీనదాల పర్యవేక్షణను పెంచడం, ముందస్తు ప్రమాద హెచ్చరిక వ్యవస్థలను మెరుగుపరచడం, కొండ ప్రాంతాల్లో పర్యాటక రంగాన్ని మార్చడం వంటివి ఉన్నాయి.విపత్తును ఎదుర్కొనే సన్నద్ధతను పెంచడం నివేదిక సూచించిన ప్రధానమైన లక్ష్యాల్లో ఒకటి. ప్రమాదం ముంచుకొచ్చినప్పుడు జనాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడం నుంచి కీలకమైన నిర్మాణాలు దెబ్బతినకుండా కాపాడటం వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రభుత్వాలు ముందే నిర్ణయించుకోవాలని పేర్కొంది.మరో ముఖ్యమైన సూచన పర్యటకంపై పునరాలోచన. భారత హిమాలయ ప్రాంతంలో ఏడాదికి దాదాపు 40 కోట్ల పర్యటక సందర్శనలు నమోదవుతున్నాయి. పర్యటకుల సంఖ్యను వీలైనంతగా పెంచడమే లక్ష్యంగా కాకుండా, పర్యటకం ద్వారా వచ్చే విలువ స్థానికంగానే మిగిలి, తిరిగి ఆ ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడేలా విధానాన్ని మార్చాలని పరిశోధకులు సూచిస్తున్నారు.హిమాలయాల్లో ఎదురయ్యే ప్రమాదాలు రానురాను మరింత సంక్లిష్టంగా మారుతున్నాయని ఐసీఐఎంఓడి డైరెక్టర్ జనరల్ పెమా గ్యామ్‌ట్షో తెలిపారు."హిమానీనదాలు కరిగిపోతున్నాయి. శాశ్వతంగా గడ్డకట్టిన నేల, ఎత్తైన కొండ వాలు ప్రాంతాలు మరింత అస్థిరంగా మారుతున్నాయి. దీని వల్ల దిగువ ప్రాంతాల్లోని ప్రజలు, అక్కడి మౌలిక సదుపాయాలు కూడా ఒకదానితో ఒకటి ముడిపడిన వరుసగా సంభవించే ప్రమాదాల బారిన పడే ముప్పును ఎదుర్కొంటున్నారు" అని చెప్పారు.ఈ ప్రమాదాలకు హిమాలయాలపై గీసిన దేశ సరిహద్దులు అడ్డుకావు. ఇలాంటి విపత్తులు "జాతీయ సరిహద్దులను పట్టించుకోవు. ఏ ఒక్క దేశం వాటిని ఒంటరిగా ఎదుర్కోలేదు" అని గ్యామ్‌షో అన్నారు.అందుకే సరిహద్దులు దాటి పర్యవేక్షణ, ప్రమాదాల సమాచారాన్ని పరస్పరం పంచుకోవడం, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం, విపత్తులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచేందుకు సంయుక్తంగా పెట్టుబడులు పెట్టడం అత్యవసరంగా మారాయి. ఈ పర్వతాలపై ఆధారపడి జీవిస్తున్న కోట్లాది మంది ప్రజల ప్రాణాలను, జీవనోపాధులను, ఆర్థిక వ్యవస్థలను రక్షించడానికి కూడా ఇది చాలా ముఖ్యం.

# యూపీఐ చార్జీల మోత




సాంకేతికత అభివృద్ధి చెందుతున్నకొద్దీ సౌకర్యాలు మెరుగుపడతాయనేది తెలిసిందే. అయితే ఆ సాంకేతికత వ్యాపార సూత్రంగా మారినప్పటి నుంచీ సమస్యలు మొదలవుతాయి. ఎందుకంటే వడ్డింపులు లేకుండా వ్యాపారం ఉండదు. వడ్డింపులు మొదట్లో నొప్పి తెలియకుండా ఉండీఉండనట్టుగానే ఉంటాయి. క్రమంగా డోసు పెరుగుతుంది. ప్రజలు క్రమంగా అలవాటు పడుతారులే అని వ్యాపార వర్గాలు భావిస్తుంటాయి.ఇంజనీరింగ్ కోర్సులు ఎంచుకోండి ఈ సూత్రం తాజాగా యూపీఐ అనే ఆన్‌లైన్ చెల్లింపుల వ్యవస్థకూ వర్తిస్తున్నదా? అనే సందేహాలు సామాన్యుల్లో మొదలయ్యాయి. 2016లో మొదలైన యూపీఐ విధానంలో సెల్‌ఫోన్లు లేదా ఇతర ఆన్‌లైన్ పద్ధతుల్లో క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా చెల్లింపులు చిటికెలో జరిపే సౌలభ్యం ఏర్పడింది. పాలు, కూరగాయలు మొదలుకొని పచారీ సామాను దాకా యూపీఐపై చెల్లింపులు జోరుగా సాగుతుండటం మనం చూస్తున్నాం. టీ తాగినా, బిస్కెట్ పొట్లం కొన్నా సెల్‌ఫోన్ తీయడం.. స్కాన్ చేసి చెల్లింపు జరుపడం సర్వసాధారణం అయిపోయింది. ఎలాంటి చార్జీలు ఉండవనే నమ్మకం కారణంగా ఈ చెల్లింపుల వ్యవస్థ అంచెలంచెలుగా ఎదిగింది. కేవలం గత నెలలోనే 2,451 కోట్ల లావాదేవీల కింద రూ.29.82 లక్షల కోట్ల చెల్లింపులు జరిగాయి. నిరుడు అంటే 2025–26 లెక్కలు తీసుకుంటే రూ.24,162 కోట్ల లావాదేవీలకుగాను రూ.314 లక్షల కోట్ల చెల్లింపులు జరిగాయి. ఫోన్‌పే (45.9 శాతం), గూగుల్ పే (32.4 శాతం), పేటీఎం (8.1 శాతం) వాటాతో మొదటి మూడు స్థానాలను ఆక్రమించాయి.పారిశ్రామిక పరికరాలు కనుగొనండి పదేండ్ల క్రితం చిన్న మొక్కగా మొదలైన యూపీఐ చెల్లింపుల వ్యవస్థ ఇప్పుడు వటవృక్షం స్థాయికి ఎదిగింది. అయితే కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన కొన్నిరకాల రుసుములతో యూపీఐ వేగానికి బ్రేకులు పడుతాయా? అనే అనుమానాలు మొదలయ్యాయి. అయితే ఎంతో కొంత చార్జీ చేయకుండా ఉచిత సేవ ఎన్నాళ్లు కొనసాగిస్తారనే వాదనలూ వినిపిస్తున్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ) యూపీఐ చెల్లింపుల విధానంలో కీలక మార్పులు చేసింది. తాజాగా విడుదల చేసిన నోటిఫికేషన్ వినియోగదారుల్లో కలకలం సృష్టించింది. ఇకపై వ్యక్తుల నుంచి వ్యాపారికి (పీ2ఎం) రూ.2,000కు పైబడి జరిపే యూపీఐ చెల్లింపులపై 0.4% మేర మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధిస్తారు. ఈ సుంకం చెల్లింపు మొత్తం పెరుగుతున్నకొద్దీ మారుతుంది. ఈ అదనపు చార్జీ వినియోగదారులు కాకుండా వ్యాపారులే బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలకు చెల్లించాల్సి ఉంటుంది. అయితే రూ.2,000 లోపు లావాదేవీలకు ఎలాంటి చార్జీలూ ఉండవు. యూపీఐ వ్యవస్థను దీర్ఘకాలికంగా నిలబెట్టేందుకు, బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలకు ఆదాయం కల్పించేందుకు తీసుకున్నట్టుగా చెప్తున్న ఈ నిర్ణయం యూపీఐ చెల్లింపులపై తీవ్ర ప్రభావం చూపుతుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. రుసుమును వ్యాపారులే భరించాలని, వినియోగదారులపై దీనిని రుద్దకుండా చూస్తామని అంటున్నప్పటికీ ఈ వివరణ అంతగా నమ్మకం కలిగించలేకపోతున్నది. ఇందుకు రెండు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి; వ్యాపారులు ఈ అదనపు భారాన్ని వినియోగదారుల మీదకు నెడుతారనే అనుమానాలు వ్యక్తం కావడం. రెండు; మొత్తంగా ఈ చెల్లింపులను నిరాకరించే అవకాశాలు ఉండటం. అయితే కొన్ని మినహాయింపులూ ఇవ్వడం గమనార్హం. రూ.2,000 వరకు చెల్లింపులపై ఎలాంటి రుసుమూ ఉండదు. ఆ పైచిలుకు చెల్లింపులను వ్యాపారులు నగదు రూపంలో చెల్లించాలని డిమాండ్ చేస్తే వినియోగదారుకు వేరే మార్గం ఉండదనేది తెలిసిందే. గ్రామీణ ప్రాంతాలు, చిన్న పట్టణాల్లో జరిపే చెల్లింపులపై ఈ ఎండీఆర్ రుసుము ఏమాత్రం వర్తించదు. వ్యక్తిగత స్థాయిలో జరిపే లావాదేవీలు పూర్తిగా ఉచితమే. యూపీఐ వ్యవస్థ నిర్వహణ, విస్తరణ వ్యయాన్ని ఇంతవరకు ప్రభుత్వం, బ్యాంకు లు, చెల్లింపు సంస్థలు భరిస్తున్నాయి. ఎండీఆర్ ద్వారా ఆ భారాన్ని వ్యాపారుల మీదకు మళ్లిస్తున్నట్టు తాజా నోటిఫికేషన్ వెల్లడిస్తున్నది. కానీ ఇది అంతిమంగా వినియోగదారుల జేబులకు చిల్లు పెట్టే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద యూపీఐ వ్యవస్థను ఏర్పాటు చేసిన భారత్‌లో అందుకు అవసరమైన సాంకేతిక వ్యయం సమస్యగా మారినట్టు కనిపిస్తున్నది. ఫలితంగా వినియోగదారులు నగదు చెల్లింపులే నయమనుకునే రోజులు వస్తే అందులో ఆశ్చర్యం ఏముంటుంది?

# ఎవరికి ఎవరు?



తాము సొంతంగా తయారుచేసుకున్న ఒక నాటు క్షిపణితో సౌదీ అరేబియాకు చెందిన ఎఫ్‌--15 యుద్ధవిమానాన్ని కూల్చివేశామంటూ హౌతీలు చేసిన ప్రకటన ప్రపంచాన్ని నివ్వెరపరచింది. ఒక 'లోకల్ మేడ్' సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్‌తో ఈ అత్యంత శక్తిమంతమైన, అత్యాధునిక అమెరికన్ యుద్ధవిమానాన్ని సెంట్రల్ యెమెన్‌లోని మారిబ్ ప్రావిన్సులో తాము నేలకూల్చామన్న వార్తను మిగతా ప్రపంచం అంత సులభంగా నమ్మదని ఈ తిరుగుబాటుదా రులకు తెలుసు. కనుకనే, అది గాలిలో ఎగురుతున్నప్ప టినుంచి నేలకూలేంతవరకూ మొత్తం ఓ నాలుగునిముషాల వీడియోను వారు విడుదల చేశారు. అత్యాధునిక రాడార్లు, మిసైల్ హెచ్చరిక వ్యవస్థలు దట్టించివున్న ఈ అమెరికా తయారీ యుద్ధవిమానం హౌతీల చేతిలో కూలినట్టుగా చెబుతున్న ఆ వీడియో నిజమైనదో, నకిలీదో తేల్చుడానికి రంగంలోకి దిగిన పాశ్చాత్య మీడియా సంస్థలు, సాంకేతిక సంస్థలు పలురకాలుగా దానిని పరీక్షించే పనిలో పడ్డాయి. మొదట కొద్దిసేపు థెర్మల్ గ్రాఫిక్స్ ఉన్న ఈ వీడియో చివరలో తగలబడిపోతున్న యుద్ధవిమానం, దాని చుట్టూ చేరి నినాదాలు చేస్తున్న హౌతీలు కనిపిస్తున్నారు. విమానం తోకభాగాన ఉన్న నాలుగు అంకెల సీరియల్ నెంబర్, సౌదీ జెండా తదితర గుర్తులన్నీ ఈ వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. సౌదీ వైమానిక స్థావరాల్లో ఉన్న విమానాల వివరాలతో దీనిని సరిపోల్చి, కూల్చివేత నిజం అని తేల్చుకున్న మీడియా సంస్థలు హౌతీలకు ఇంత సాంకేతికశక్తి ఎలా వచ్చింది? అంటూ విశ్లేషణలు ఆరంభించాయి. ఇరాన్ మీద అమెరికా యుద్ధం మొదలెట్టిన తరువాత కుప్పకూలిన రెండవ ఎఫ్‌--15 ఇది. ఏప్రిల్‌లో ఇరాన్ జరిపిన దాడిలో ఒక విమానం కూలి, మరొకటి కనిపించకుండా పోయింది. మొదటి ఎఫ్15ను ఇరాన్ కూల్చివేసినప్పుడు ఆశ్చర్యపోయిన పాశ్చాత్యమీడియా ఇప్పుడు రెండోది హౌతీల చేతిలో ధ్వంసమైంది కనుక, ఇరాన్ సాంకేతికసాయం ఈ తిరుగుబాటుదారులకు ఎంత ఉధృతంగా చేరుతోందో లెక్కలు వేస్తోంది. నలిగిన దుస్తులు, అరిగిన చెప్పులు, చేతిలో నాటుతుపాకీతో హౌతీలు ఈ వీడియోను విడుదల చేసి, తమను తక్కువగా అంచనావేయవద్దని అమెరికా, దాని మిత్రదేశమైన సౌదీ అరేబియాకు బలమైన సంకేతాన్ని పంపించారు. తాము మహాశక్తిమంతులమనీ, ఎంతటి యుద్ధానికైనా సంసిద్ధంగా ఉన్నామని దాని అర్థం. ప్రస్తుతానికి ప్రచారయుద్ధంలో వారిదే పైచేయి. ఇప్పటికే సౌదీపై డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేస్తున్న హౌతీలు ఇప్పుడు యుద్ధవిమానం కూల్చివేత ప్రకటనతో పశ్చిమాసియా ఉద్రిక్తతలను మరింత పెంచేశారు. సౌదీ--హౌతీ ఘర్షణ మక్కా మదీనా వరకూ చేరడం కూడా ఆందోళన కలిగించే పరిణామం. మక్కాకు దక్షిణంగా ఒక హౌతీ డ్రోన్‌ను కూల్చివేశామని సౌదీ ప్రకటించడం, తాము మక్కాజోలికి పోనేలేదని హౌతీలు చెబుతున్నా, ఇస్లామిక్ దేశాల సమాఖ్య సహా చాలా దేశాలు ఈ పరిణామాన్ని ఖండించడం తెలిసిందే. 'రెడ్‌లైన్' దాటవద్దని హౌతీలను హెచ్చరిస్తున్న సౌదీకి అండగా నిలవాల్సిన పాకిస్థాన్, తుర్కియేలు కూడా మొఖం చాటేశాయి. పవిత్ర మక్కానగరం మీదే దాడిప్రయత్నం జరిగిందని సౌదీ అంటున్నప్పుడు మక్కా ఒప్పందానికి లోబడి మూడుదేశాలూ ఏకతాటిపైకి రాలేకపోవడం విశేషం.

యెమెన్‌లోని చాలా ప్రాంతాలను తమ అధీనంలోకి తెచ్చుకొని, ఎర్రసముద్రం తీరాన్ని గుప్పిట్లో పెట్టుకొని, మూడు కీలకమైన ద్వీపాలను వేగంగా స్వాధీనం చేసుకున్న హౌతీలమీద యుద్ధవిమానాలతో విరుచుకుపడమని అమెరికాను సౌదీ కోరితే, నేరుగా వారితో తలపడేది లేదని ట్రంప్ కూడా తేల్చేశారు. హౌతీలను వెనక్కునెట్టడానికి సౌదీ దాడులు ఒక్కటే సరిపోవని ట్రంప్‌కు తెలియకపోదు. దాడులతో సౌదీ చమురు ఉత్పత్తిని దెబ్బతీసి, బాబ్--అల్ మాండెబ్ జలసంధి స్వాధీనం సహా యూరప్--ఆసియా మధ్య కీలక చమురు రవాణామార్గాన్ని నియంత్రిస్తున్న హౌతీలతో కయ్యం కంటే వియ్యం ఉత్తమమని ట్రంప్ భావిస్తున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. సౌదీ కోసం హౌతీలతో పోరాడేకంటే, వారినే తనదారికి తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నట్టు ఉంది. ఒమాన్‌లో అమెరికా--హౌతీ మధ్య చర్చల్లో ఉభయపక్షాలు బాగానే ఇచ్చిపుచ్చుకుంటున్నాయట. ఇవి అంతిమంగా ప్రపంచానికి ప్రయోజనం చేకూర్చుతాయో లేదో తెలియదు కానీ, సౌదీ యువరాజు ఎంబీఎస్‌కు మాత్రం ఈ వరుస పరిణామాలన్నీ పెద్ద ఎదురుదెబ్బ.

# రామంతాపూర్‌లో ఘనంగా డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ





**- అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందిస్తాం: వల్లపు శ్రీకాంత్ యాదవ్**

**రామంతాపూర్, సెప్టెంబర్ 18 ( మన మీ వార్త):**

రామంతాపూర్ డివిజన్ ఆర్టీసీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో అర్హులైన లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ పాల్గొని లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ రామంతాపూర్ డివిజన్‌లో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం రేషన్ కార్డులు అందించేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా సన్నబియ్యం పంపిణీతో పాటు వివిధ సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన గుర్తు చేశారు. డిజిటల్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శగా శ్రీధర్, బుక్క సురేష్, భాస్కర్, శంకర్, జంగయ్య, మహేష్, రవి, అఖిల్, మహిళా అధ్యక్షురాలు సంధ్యారాణి, అంబికా, శోభ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో మ్యాన్‌హోళ్ల రైజింగ్ పనులు ప్రారంభం

**- రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న మ్యాన్‌హోళ్ల సమస్యకు పరిష్కారం**

**రామంతాపూర్, సెప్టెంబర్ 18 ( మన మీ వార్త):**

శారదానగర్ ఏడీఆర్ఎం గల్లీ నుంచి ఓల్డ్ రామంతాపూర్ వరకు నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డుపై రోడ్డుకు సమాన స్థాయిలో లేని మ్యాన్‌హోళ్ల కారణంగా ఏర్పడుతున్న గుంతల సమస్యకు పరిష్కారం లభించింది. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో మ్యాన్‌హోళ్లను రోడ్డు స్థాయికి పెంచే రైజింగ్ ఆఫ్ మ్యాన్‌హోల్ పనులు ప్రారంభమయ్యాయి. సుమారు ఆరు నెలల క్రితం శారదానగర్ ఏడీఆర్ఎం గల్లీ నుంచి ఓల్డ్ రామంతాపూర్ వరకు బీటీ రోడ్డు నిర్మించారు. అయితే రోడ్డుకు సమానంగా మ్యాన్‌హోళ్లు లేకపోవడంతో వాటి చుట్టూ గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



ఈ కారణంగా పలుమార్లు ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయని స్థానికులు తెలిపారు. సమస్యను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ప్రత్యేకంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి మ్యాన్‌హోళ్లను రోడ్డు స్థాయికి పెంచే పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. పనుల పురోగతిని జీహెచ్ఎంసీ ఏఈ శ్వేతాశ్రీతో కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వరరావు,



దయాకర్‌రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కిట్టు, గణేష్ యాదవ్, పాండు, రాఖీ తదితరులు పాల్గొన్నారు. మ్యాన్‌హోళ్ల రైజింగ్ పనులు పూర్తయితే వాహనదారులకు ఇబ్బందులు తగ్గడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట పడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# భీరం లక్ష్మారెడ్డి మృతదేహానికి మంత్రి జూపల్లి కృష్ణారావు నివాళులు

**- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి జూపల్లి**

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 18 మీ వార్త**

కొల్లాపూర్ న్యూస్ : కొల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్‌రెడ్డి తండ్రి భీరం లక్ష్మారెడ్డి మృతి పట్ల రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సంతాపం వ్యక్తం చేశారు. లక్ష్మారెడ్డి మృతి విషయం తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి నివాసానికి వెళ్లారు.

**భౌతికకాయానికి పూలమాలతో నివాళులు...**

లక్ష్మారెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన మంత్రి జూపల్లి.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. హర్షవర్ధన్‌రెడ్డిని పరామర్శించిన మంత్రి జూపల్లి, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేకంగా పరామర్శించారు.





తండ్రి మృతితో విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. లక్ష్మారెడ్డి మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా, ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ...కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరమని, లక్ష్మారెడ్డి కుటుంబ



సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంధువులు తదితరులు పాల్గొని భీరం లక్ష్మారెడ్డికి నివాళులు అర్పించారు....

# ఉప్పల్ రామాలయంలో ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

**- ఆయురారోగ్యాలతో చిరకాలం దేశ ప్రజలకు సేవలందించాలని ఆకాంక్ష**

**ఉప్పల్, సెప్టెంబర్ 18 ( మన మీ వార్త):**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉప్పల్ రామాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సేవా అభియాన్ ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్, మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి, జిల్లా కో-కన్వీనర్ దేవసాని బాల్చందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆయనకు ఆయురారోగ్యాలు, సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ ఉప్పల్ శ్రీ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వాద దీపాలు వెలిగించి, దీర్ఘాయుష్షుతో పాటు దేశ ప్రజలకు మరింత కాలం సేవలందించే శక్తిని ప్రసాదించాలని భగవంతుడిని




ప్రార్థించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశసేవలో 25 సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోదీ కొనసాగిస్తున్న అంకితభావంతో కూడిన ప్రయాణానికి అభినందనలు తెలిపారు. భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచ వేదికపై మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఆయనకు కలగాలని ప్రార్థించారు. 'సేవా సంకల్ప్ అభియాన్' ద్వారా దేశవ్యాప్తంగా చేపడుతున్న సేవా కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ప్రధాని మోదీకి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించి, మరింత కాలం దేశ ప్రజలకు సేవ చేసే శక్తిని అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గొరిగే కృష్ణ, శ్రీనివాస శర్మ, మహంకాళి లక్ష్మణ్, జగన్ యాదవ్, పలువుల యాదగిరి, దేవేందర్ రెడ్డి, రామరాజు యాదవ్, షామీర్పేట చంద్రయ్య, పుప్పాల వెంకటేష్, రాజేందర్ గౌడ్, అంబటి భాగ్యలక్ష్మి, రఘుపతి గౌడ్, ఎల్లా చారి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఆశీర్వాద దీపం.. పాల్గొన్న బీజేపీ మహిళా మోర్చా నాయకులు!

**(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 18, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**



నిజామాబాద్ నగరంలో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో 'ఆశీర్వాద దీపం' కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళా మోర్చా నాయకులు, స్థానిక కార్పొరేటర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



**ఉత్సాహంగా పాల్గొన్న నాయకులు**

ఈ 'ఆశీర్వాద దీపం' కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మారెడ్డి అనిత, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దాంపల్లి జ్యోతి, 34వ డివిజన్ కార్పొరేటర్ బంటు ప్రీతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకల్లో శైలజ, రాజేశ్వరి, జ్యోతి, వనిత, పంచారెడ్డి అనిత తదితరులు పాల్గొన్నారు.

## చిలుకా నగర్‌లో ఘనంగా అన్నప్రసాద వితరణ

**- గణనాథుని పూజ అనంతరం అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభం**

**చిలుకా నగర్, సెప్టెంబర్ 18 ( మన మీ వార్త):**

ఉప్పల్ నియోజకవర్గం చిలుకా నగర్‌లోని నోవా బాంకెట్ హాల్ మరియు ఓం సాయి కంటి ఆసుపత్రి, హోమియోపతి క్లినిక్ ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని






అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంటెస్టెడ్ కార్పొరేటర్ నేర్ధం ఈశ్వరమ్మ గౌడ్, నేర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ చైర్మన్ నేర్ధం భాస్కర్ గౌడ్, డాక్టర్ నేర్ధం మానుష్, అడ్వకేట్ అనూష గౌడ్ తదితరులు హాజరయ్యారు. అలాగే భాగ్యశ్రీ, బాలకృష్ణేశ్వర్, విజయలక్ష్మి, శోభ్యలక్ష్మి, స్నేహ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## ఇచ్చిన మాట నెరవేర్చిన ఆకారపు అరుణ్ పటేల్

**---సాయి కృష్ణ కాలనీలో 150 ఎంఎం నూతన వాటర్ పైప్‌లైన్ మంజూరు**

**---పదేళ్లుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు పరిష్కారం**

**రామంతాపూర్, సెప్టెంబర్ 18 ( మన మీ వార్త):**

వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాయి కృష్ణ కాలనీ ప్రజలు పదేళ్లుగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ ఇటీవల అధికారులతో కలిసి నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమంలో స్థానికులు తమ తాగునీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఇబ్బందులను గుర్తించిన అరుణ్ పటేల్ సమస్యను ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన పరమేశ్వర్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి సాయి కృష్ణ కాలనీలో 150 ఎంఎం నూతన వాటర్ పైప్‌లైన్‌ను మంజూరు చేయించి పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. పదేళ్లుగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న తమ సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన మందముల్ల పరమేశ్వర్ రెడ్డి, ఆకారపు అరుణ్ పటేల్‌తో పాటు సంబంధిత అధికారులకు కాలనీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్, యువజన కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు భాను, ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శి బాపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పాషా, కురుమ సంఘం అధ్యక్షుడు సత్తయ్య, భాస్కర్, రాజేష్, మహేష్, నాగేష్, సాయి తదితరులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.





## మెరిట్ స్టూడెంట్ అవార్డును అందుకుంటున్న మానసి

**చిట్యాల సెప్టెంబర్ 18( మీవార్త)**

చిట్యాల మండలం జూకలు గ్రామానికి చెందిన గుంటి మానసి మెరిట్ స్టూడెంట్ ఉత్తమ ప్రతిభ పుష్కరా అవార్డును రవీంద్రభారతిలో తెలంగాణ సంగర సంఘం ఆధ్వర్యంలో అందుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థిని మానసి మాట్లాడుతూ ఈ అవార్డుకు ఎంపికైనందుకు ఎంతో సంతోషంగా ఉందని మునుముందు మరిన్ని అవార్డులు అందుకుంటానని నా ముందుండి నడిపిస్తున్న ఉపాధ్యాయులకు. నా తోటి విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు




ఉత్తమ మెరిట్ అవార్డు అందుకుంటున్న విద్యార్థి మానసి

## తుపాకి పేలి ఆర్ఐ మృతి.. వాళులర్పించిన సీపీ

**(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 18, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**

నిజామాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో తుపాకీ మిస్‌ఫైర్ కావడంతో రిజర్వ్ ఇన్ స్పెక్టర్ సతీష్ మరణించాడు. ఈ ఘటన శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది.



**నివాళులర్పించిన సీపీ..**

మిస్‌ఫైర్ లో ఆర్ఐ మృతి చెందడంతో సమాచారం అందుకున్న సీపీ సాయిచైతన్య హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఘటన వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం ఘనంగా నివాళులు అర్పించారు. అదనపు డీసీపీ అడ్మిన్ శుభం ప్రకాష్, నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, బోధన్ ఏసీపీ శ్రీనివాసులు, ఏఆర్ ఏసీపీ కృష్ణస్వామి, సీసీఎస్ ఏసీపీ శ్రీశైలం, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ నరేందర్, సీటీసీ ఏసీపీ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీధర్ రెడ్డి, మల్లేశం సీఐలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సతీష్ మృతదేహాన్ని ఆయన స్వస్థలమైన ఖమ్మం జిల్లాలోని ఇల్లెందుకు తరలించారు.

## పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**- విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన పంచాయతీ కార్యదర్శి దేవేందర్ రెడ్డి**

చిట్యాల సెప్టెంబర్ 18 (మీవార్త)



పరిశుభ్రతను ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా స్వీకరించాలని పంచాయతీ సెక్రెటరీ దేవేందర్ రెడ్డి అన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని: స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్/జూనియర్ కాలేజ్ (గర్ల్స్)లో విద్యార్థులకు 4 వే సెగ్రిగేషన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు కొనసాగుతున్న కార్యక్రమంలో భాగంగా గ్రీన్, బ్లూ, రెడ్, బ్లాక్ బిన్ల వినియోగం, తడి, పొడి, ప్రమాదకర, ఇతర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించే విధానంపై విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ దేవేందర్ రెడ్డి విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయబోమని, వ్యర్థాలను వేర్వేరుగా సేకరిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. తమ ఇళ్లలో, పాఠశాలలో, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను పాటిస్తూ, ఇతరులకు కూడా అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. చెత్తను మూలస్థాయిలోనే వేరు చేయడం ద్వారా వ్యర్థాల సమర్థవంతమైన నిర్వహణ సాధ్యమవుతుందని నిర్వాహకులు తెలిపారు. పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భిక్షపతి , వార్డు మెంబర్ తౌటం నవీన్ , , అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో ఘనంగా జన్మదిన వేడుకలు



చిట్యాల సెప్టెంబర్ 18 మీవార్త

చిట్యాల మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ - 1 లో టీచర్ చింతల సంధ్యారాణి అంగన్వాడి పిల్లలకు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు శీలపాక నాగరాజు -వనిత చిన్న కుమారుడు విశ్వాస్ మిత్ర మూడవ జన్మదినం సందర్భంగా టీచర్ సంధ్యారాణి కేక్, స్వీట్స్ తెప్పించి కేక్ కట్ చేపించి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు తమ చిన్నపిల్లలను అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని కోరారు అంగన్వాడి సెంటర్లో పిల్లలకి రుచికరమైన సుచికరమైన పౌష్టికాహారం అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆట పాటలతో విద్య నేర్పిస్తూ మంచి నడవడిక క్రమశిక్షణ నేర్పించడం జరుగుతుందని , బాలింతలకి మంచి పౌష్టికాహారం, పాలు, గుడ్లు ,పప్పులు అందివ్వడం జరుగుతుందన్నారు పుట్టబోయే పిల్లలు మంచి ఆయురారోగ్యాలతో జన్మించాలని అంగన్వాడి సెంటర్ల ద్వారా వీటన్నింటిని అందించడం జరుగుతుందని సంధ్యారాణి తెలిపారు ఈ కార్యక్రమంలో టీచర్ కనకం సుజాత , ఆయా ఆరేపల్లి లావణ్య, దాసరపు శ్రీజ, కండె రమ, చిన్నపిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులంతా తరలి రావాలి యుగేందర్



పోస్టర్ను ఆవిష్కరిస్తున్న ఉద్యమకారులు

చిట్యాల సెప్టెంబర్ 18 (మీవార్త)

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో "హాలో కళాకారుడా.. చలో యాదగిరిగుట్ట" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చిట్యాల మండల అధ్యక్షులు జన్నె యుగేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 27న యాదగిరిగుట్టలో 9వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల సంక్షేమం, హక్కుల కోసం ఫోరం గత తొమ్మిదేళ్లుగా నిరంతరం పోరాడుతోందన్నారు. ఫోరం ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీను ఆధ్వర్యంలో ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు యుగేందర్ తెలిపారు. ఎన్నికలకు ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను వివరించి, ఎన్నికల మేనిఫెస్టోలో వాటిని పొందుపరిచేలా కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఈనెల 27న యాదగిరిగుట్టలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ వార్షికోత్సవ వేడుకలకు రాష్ట్రంలోని ఉద్యమకారులందరూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జన్నె యుగేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాట్రేవుల కుమార్, గౌరవ అధ్యక్షులు సాధ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి కన్నబోయిన అశోక్, కోశాధికారి కంచర్ల కుమారస్వామి, ఉపాధ్యక్షులు సంఘ రాజేందర్, జాలిగపు కృష్ణయ్య, కార్యదర్శులు బయగాని గణపతి, వేముల శీను, గౌరవ సలహాదారులు చెక్క నర్సయ్య, ఉద్యమకారుల నాయకులు బొట్ల రవి, గొర్రె సతీష్, శ్రీరామ్ సదయ్య ,భోగం నర్సయ్య, బానోతు రాజు నాయక్, రాయిని శ్రీకాంత్, దేవరకొండ సత్యనారాయణ, ధారావత్ రాజు నాయక్, ఉప్పుల కిరణ్, బండారి శ్రీను, పరమేశ్వర్, బండి శీను, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లయినా నిధులు శూన్యం: ఎమ్మెల్యే ధన్‌పాల్

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 18, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లయినా ప్రత్యేక నిధులు విడుదల కాలేదని అర్బన్ ఎమ్మెల్యే ధన్?పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. శుక్రవారం అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించారు.

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌పై..**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌పై సీఎం, విద్యాశాఖ మంత్రికి మూడు సార్లు లేఖలు ఇచ్చినా స్పష్టత లేదన్నారు. కళాభారతి, మాధవనగర్ బ్రిడ్జి పనులకు బిల్లులు చెల్లించలేక కాంట్రాక్టర్లు పనులు



నిలిపివేశారన్నారు. అలాగే నిజామాబాద్ బస్‌స్టాండ్ పరిస్థితి మండల కేంద్రం బస్టాండ్? ఉందని, దీని అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సహా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోయిందని విమర్శించారు.

**జీజీహెచ్‌పై ఎన్ని సమీక్షలు నిర్వహించినా..**

ఇక జీజీహెచ్ ప్రభుత్వ ఆస్పత్రిపై గతంలో సమీక్షలు జరిగినా పరిస్థితుల్లో మార్పు లేదన్నారు. ప్రధానంగా ఆస్పత్రి మార్చురీలో ఫ్రీజర్లు లేక దుర్వాసన వస్తోందన్నారు. జనరల్ వార్డుల్లోనూ సమస్యలు ఉన్నాయన్నారు. 800 మంది విద్యార్థులకు ఒక బాలికల ప్రభుత్వ పాఠశాల (పబ్లిక్ స్కూల్) ఏర్పాటు ప్రతిపాదన చేసినా నిజామాబాద్‌లో ఇప్పటివరకు ఒక్క ఇటుక కూడా పేర్చలేదని విమర్శించారు.

# అర్హులైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు సకాలంలో అందించాలి

**- సదరం క్యాంపులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి**

**- వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 18 మీ వార్త

వనపర్తి టౌన్ న్యూస్ : అర్హత కలిగిన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్. ఖీమ్యా నాయక్ వైద్య, గ్రామీణా అభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సదరం క్యాంపును అదనపు కలెక్టర్ పరిశీలించారు. క్యాంపుకు వచ్చిన దివ్యాంగులకు కల్పించిన వసతులు, వైద్య పరీక్షల ప్రక్రియ, ఇతర ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. దివ్యాంగులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అర్హులకు సర్టిఫికెట్లు ఆలస్యం కాకుండా చూడాలి, సదరం క్యాంపులో వైద్య పరీక్షలకు హాజరైన అర్హులైన దివ్యాంగులకు సర్టిఫికెట్లు సకాలంలో అందేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. క్యాంపు నిర్వహణలో పారదర్శకతతో పాటు దివ్యాంగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు.

**నీటి కుంటల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి...**

అనంతరం అదనపు కలెక్టర్ రాజపేటలో నిర్మిస్తున్న నీటి కుంటను పరిశీలించారు. నీటి కుంటల నిర్మాణం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేయడంతో పాటు భూగర్భ జలాల పెంపునకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా సాధ్యమైనంత ఎక్కువగా నీటి కుంటలను నిర్మించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, భూగర్భ జలాలను సంరక్షించడం, ఉపాధి హామీ ద్వారా గ్రామీణ ప్రజలకు పనిదినాలు కల్పించడం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీ డీఆర్డీఏ ఇన్‌చార్జ్ అధికారి రామ మహేశ్వర్‌రెడ్డి, వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ తదితర అధికారులు పాల్గొన్నారు...

# వెల్టూరులో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌కు రంగం సిద్ధం







**- రూ.11.75 కోట్లతో అత్యాధునిక సెమీ రెసిడెన్షియల్ పాఠశాల**

**- గ్రామీణ విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్య అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 18 మీ వార్త

పెద్దమందడి న్యూస్ : గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కూడా ఆధునిక, నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న విద్యా సంస్కరణల్లో భాగంగా పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టీపిఎస్ ) నిర్మాణానికి రంగం సిద్ధమైంది. సుమారు రూ.11.75 కోట్ల వ్యయంతో సెమీ రెసిడెన్షియల్ విధానంలో అత్యాధునిక సౌకర్యాలతో పాఠశాలను ఏర్పాటు చేయనున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. ప్రభుత్వ బడుల్లోనే ప్రపంచస్థాయి విద్య, శుక్రవారం వెల్టూరు గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మించనున్న స్థలాన్ని పరిశీలించారు. పాఠశాల నిర్మాణానికి సంబంధించిన అంశాలను అధికారులతో చర్చించి, విద్యార్థులకు అనుకూలంగా అవసరమైన మౌలిక వసతులు, ఇతర ఏర్పాట్లపై సూచనలు చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు మాత్రమే పరిమితమైన ఆధునిక విద్యా ప్రమాణాలు ఇక ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా అందుబాటులోకి రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**విద్యతో పాటు క్రీడలు, నైపుణ్యాభివృద్ధి...**

తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో కేవలం పాఠ్యబోధనకే పరిమితం కాకుండా క్రీడలు, వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ సమగ్ర విద్య అందించేలా పాఠశాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.
విద్యార్థులకు రవాణా సౌకర్యం, విద్యార్థులు పాఠశాలకు సులభంగా చేరుకునేలా ప్రత్యేక బస్సుల ద్వారా రవాణా సౌకర్యం కల్పించే విధానాన్ని కూడా ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పాఠశాలకు చేరుకునే అవకాశం కూడా సులభతరం చేయడమే ఉద్దేశమన్నారు.

**ఉపాధ్యాయులకు విదేశీ విద్యా విధానాలపై అవగాహన...**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధనను మరింత ఆధునికంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయుల నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు విదేశాల్లోని విద్యా వ్యవస్థలు, బోధనా పద్ధతులు, సాంకేతిక వినియోగం, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలను అధ్యయనం చేసే అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. విదేశాల్లోని ఉత్తమ విద్యా విధానాలను అధ్యయనం చేసి, తెలంగాణ అవసరాలకు అనుగుణంగా వాటిని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయడం ద్వారా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. విద్యార్థులకు విద్యా కిట్లు, విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందించడంతో పాటు తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఒక్కో విద్యార్థికి సుమారు రూ.1,400 విలువైన కిట్ అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.
సమగ్ర విద్యకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ వేదిక, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన బోధన, ఆధునిక మౌలిక వసతులు, రవాణా సౌకర్యం, విద్యా సామగ్రి, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలను సమన్వయం చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ల ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే వివరించారు.

**విద్యార్థులతో ఎమ్మెల్యే సందడి...**

పాఠశాల పరిసరాలను పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో ముచ్చటించారు. వారి విద్య, భవిష్యత్తు లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి సెల్ఫీలు దిగుతూ వారితో కొద్దిసేపు ఉల్లాసంగా గడిపారు. దీంతో విద్యార్థుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



మన మీ వార్త సెప్టెంబర్ 18 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

జిల్లాలో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద శుక్రవారం సంబధిత అధికారులతో సందర్శించి పనులను పరిశీలించారు.
పరిశీలన అనంతరం పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష లో ఆసుపత్రి భవన నిర్మాణం, మౌలిక వసతులు, విద్యుత్, పారిశుధ్యం తదితర పనుల పురోగతి పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అందుకు ఆసుపత్రి పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంజీఎం పర్యవేక్షకులు రాం కుమార్ రెడ్డి, ఈ.ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ +ఔవీజ రాజకుమార్, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ ఆనందం, ఆర్ ఛ బీ ఈఈ రాజేందర్, ఆర్డీఓ సుమ, ఎల్ అండ్ టీ ప్రాజెక్ట్ డైరెక్టర్ సర్వాణన్, తహసీల్దార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## రామంతాపూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

--- ముఖ్యఅతిథిగా హాజరైన డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్



రామంతాపూర్, సెప్టెంబర్ 18 ( మన మీ వార్త):

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా రామంతాపూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో ప్రతిష్ఠించిన గణనాథుడు ఐదు రోజుల పాటు భక్తుల పూజలు అందుకున్న అనంతరం శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు కొండ కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి సిరిసాల విజయ ప్రకాష్, కోశాధికారి కొంగరి బాలచంద్రయ్య, సలహాదారులు పి.వి. రాం నర్సయ్య, గుండ్ల రవీంద్ర కుమార్, ఉపాధ్యక్షులు వర్కల స్వామి, ఏలే రమేష్, సంగిశెట్టి యాదగిరి, సహాయ కార్యదర్శి రాపోలు శేఖర్, సంయుక్త కార్యదర్శి గజం మురళి, సహాయ కోశాధికారి దునుక మురళి తదితరులు పాల్గొన్నారు.అలాగే కార్యనిర్వాహక సభ్యులు సంఘం వేణు, మునగపాటి నరసింహ, కార్యవర్గ సభ్యులు ఉలుగొండ నారాయణదాసు, పండాల నర్సింలు, గారిపల్లి లక్ష్మీనారాయణ, గంజి సురేష్, మిరియాల సందీప్, గంజి గణేష్, ఈడెం బాలు పాల్గొన్నారు.దేవాలయ కమిటీ చైర్మన్ జన్ను వెంకటయ్య, వైస్ చైర్మన్ వర్కాల పెంటయ్య, ఫౌండర్ సకినాల కృష్ణ, రాపోలు రాములు, తిరందాసు వెంకటేష్, గుర్రం అంబయ్య, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వనం యాదగిరి, వైస్ చైర్మన్ రాపోలు రామచంద్రం, ఫౌండర్ చింతల సత్యనారాయణ, తిరందాసు శేషయ్య, చిక్క సత్యనారాయణ, బిక్షమయ్య, వీరేశం, గంజి వెంకటేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజా కార్యక్రమాలు, అన్నదానంలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త సెప్టెంబర్ 18 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



నడికూడా మండలం రామకృష్ణాపూర్, కంఠాత్మకూర్ గ్రామాలలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు మెరుగ్గా ఉండే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా నడికూడ మండలంలోని రామకృష్ణాపూర్ , కంఠాత్మకూర్ గ్రామాల్లో జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు, తాగునీటి సరఫరాను స్వయంగా పరిశీలించారు. రామకృష్ణాపూర్ లోని మండల ప్రాథమిక పాఠశాల లలో గల అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి కేంద్రం నిర్వహణ, పిల్లలకు అందుతున్న సేవలు, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న వి ఓ భవన పురోగతి ని కుడా చూశారు . అదేవిధంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్ల వివరాల పరిశీలన, అభ్యంతరాల స్వీకరణ తదితర అంశాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంఠాత్మకూర్ లోని మండల ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు.





కేంద్రంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల అభ్యసన సామర్థ్యం, విద్యా ప్రగతిని పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ప్రత్యేక బోధన, కేంద్రంలో ఉన్న మౌలిక సదుపాయాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

మెనూ ప్రకారం వంటలు చేసారా లేదా అని వంటశాల కి వెళ్లి పరిశీలించారు గుడ్లు, ఇతర వంట సామాగ్రి సరిపడా నిల్వలు ఉన్నాయా లెవా అని అడిగారు మహ్మద్ షరీఫ్ కుంటను కలెక్టర్ పరిశీలించి.. కుంట పరిరక్షణకు వీబీజీ రాంజీ పథకం కింద అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో 6వ, 8వ, 10వ తరగతి గదులను జిల్లా కలెక్టర్ సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. ఆంగ్ల, తెలుగు భాషలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు గైర్హాజరైన విద్యార్థుల వివరాలను పరిశీలించి, విద్యార్థులు పాఠశాలకు ఎందుకు హాజరు కావడం లేదనే కారణాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజలకు నిరంతరం సురక్షితమైన తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు అందుతున్న సేవల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని నిరంతరం అంచనా వేయాలని, విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు క్రీడలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. విద్యార్థుల హాజరును మెరుగుపరిచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రగతిని ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా పర్యవేక్షించాలన్నారు. విద్యార్థుల్లో విద్యా సామర్థ్యంతో పాటు క్రీడా, సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందించే విధంగా బోధన కొనసాగించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ సర్పంచ్ పెండ్లి లక్ష్మి, కంఠాత్మకూర్ సర్పంచ్ కొంగంటి తిరుపతి, తహసీల్దార్ రాణి, ఎంపీడీఓ రామకృష్ణ,పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, ఈజీఎస్, విద్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహిళ హత్య కేసులో భార్యభర్తలకు జీవిత కారాగార శిక్షలు

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 18, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

ఒక మహిళను గొడ్డలితో తలపై కొట్టి హత్య చేసిన కేసులో భార్యభర్తలు పాడ్డే గంగాధర్, పాడ్డే గోదావరి లకు రెండు జీవిత కారాగార శిక్షలు విదిస్తూ నిజామాబాద్ సెషన్స్ జడ్జి జీవిఎన్ భారత లక్ష్మీ శుక్రవారం తీర్పు వెలువరించారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధర్పల్లి రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం బోర్గం గ్రామ నివాసులైన్ గంగాధర్, గోదావరి, పెంటెవార్ చంద్రకళలు కలిసి ఉపాధిహామీ పథకం పనులకు వెళ్ళేవారు. ఈ నేపథ్యంలో వారి మధ్య ఒక కుటుంబ తరహా సంబంధాలు ఏర్పడడంతో చంద్రకళ, గంగాధర్, గోదావరి లను కొడుకా.. కోడలా.. అని పిలుచుకోసాగారు. వారి ఆర్థిక అవసరానికి చంద్రకళ ఆదుకుని డబ్బులు అప్పుగా ఇచ్చేది.అన్ని అవసరాల్లో తోడుగా నిలిచేది .గోదావరికి ఆరోగ్యం బాగాలేక గంగాధర్ అనేక ఆసుపత్రులలో డాక్టర్లకు చూపించి మందులు వాడిన ఆమె ఆరోగ్యం కుదుట పడలేదు. భార్యభర్తలిద్దరికి మంత్రతంత్రాలు, చేతబడిలపై నమ్మకం బలంగా ఉండటంతో ఎలారెడ్డి మండలం కుమ్మరిగల్లికి చెందిన మంత్రగాడు సయ్యద్ హుస్సేన్ ను సంప్రదించడంతో అతను ఏవేవో మంత్రాలు చేశాడు. ఎంతకు గోదావరి ఆరోగ్యం మంచిగా కాకపోవడంతో భార్యభర్తలిద్దరు మళ్లి సయ్యద్ హుస్సేన్ ను ఆశ్రయించారు. మీకు దగ్గరివారే మీకు మంత్రాలు జేసి గోదావరి ఆరోగ్యం బాగా లేకుండా చేస్తున్నారని, ఆ దగ్గరగా ఉన్న వారిని చంపివేస్తే ఆరోగ్యం బాగుపడుతుందని హుస్సేన్ తెలపడంతో వారిద్దరి అనుమానం చంద్రకళ వైపు మళ్ళింది. మా ఇంటికి





వస్తూ మా ఆరోగ్యం బాగుండకపోవడానికి చంద్రకళనే కారణమనుకుని అనుమానం పెంచుకుని తమ అవసరానికి డబ్బులు ఇచ్చిన ఆమెను అంతం చేస్తే డబ్బులు కూడా ఇవ్వనవసరం లేదని భార్యభర్తలు కుట్ర పన్నారు. వారి కుట్రలో భాగంగా చంద్రకళ ను 2024 ఏప్రిల్ 10న ఇంటికి రావలసిందిగా ఫోన్ లో కోరారు. బిడ్డా నువ్వే ఇంటికి వచ్చి తీసుకుపోరాదు అని ఆమె తెలపడంతో గంగాధర్ తన మోటారు బైక్ పై వెల్లి ఆమెను ఇంటికి తీసుకువచ్చాడు. గంగాధర్, గోదావరి,చంద్రకళ ముగ్గురు కలిసి వారింటిలో కల్లు తాగారు. అమ్మ నీకు డబ్బులు ఇచ్చేది ఉన్న కదా మొత్తం 27వేలు అని సాటాపూర్ గ్రామంలోని బ్యాంక్ కు పోయి తీసుకవస్తానని నమ్మించి సాయంత్రం వచ్చిన గంగాధర్ కొంతసేపటికి ఇంటి హాల్ లో కూర్చున్న చంద్రకళ తలపై గొడ్డలితో బలంగా మూడు,నాల్గుసార్లు కొట్టడంతో ఆమె అక్కడికక్కడే చనిపోయింది.ఆమె మీదున్న బంగారు, వెండి ఆభరణాలు తీసుకుని దాచుకున్నారు. ఆమె మృతదేహాన్ని ఒక సంచిలో ఉంచి దాన్ని బర్రెల కొట్టంలో దాచారు. రక్తాన్ని నీళ్లతో కడిగివేసి రాత్రి సమయంలో ఆ సంచికి నల్లని మరొక సంచిని చుట్టి ఎవరికి హత్య విషయం తెలియవద్దని బావించిన భార్యభర్తలు బైక్ ను గంగాధర్ నడుపగ బైక్ మధ్యలో



శవం ఉన్న సంచి పెట్టి వెనుక గోదావరిని కూర్చుండబెట్టుకుని అర్ధరాత్రి సమయంలో నవీపేట్ మండల పరిధిలోని భరత్ నగర్ తాండా వద్దగల అలిసాగర్ లిఫ్ట్ కేనాల్ నీళ్లలో మృతదేహాన్ని వేశారు.తిరిగి ఇంటికి వచ్చిన వారు శవానికి ఉఉయోగించిన కొన్ని వస్తువులను, చంద్రకళకు అప్పు తీసుకున్నపుడు రాసిచ్చిన ప్రామీసరి నోట్ ను, ఆమె చెప్పులను, ఫోన్ ఇంటికి దగ్గరగా ఎండు గడ్డిలో కాల్చివేశారు. హత్యకు ఉఉయోగించిన గొడ్డలిని పొలంలో ఒక దగ్గర భూమిలో దాచిపెట్టారు. సదరు హత్య నేర అభియోగాలు కోర్టు నేర న్యాయ విచారణలో రుజువు అయినట్లు సెషన్స్ జడ్జి భారత లక్ష్మి తన తీర్పులో పేర్కొన్నారు. భారత శిక్షస్మృతి సెక్షన్ 302 హత్య నేరంకుగాను జీవిత కారాగార శిక్ష, సెక్షన్ 120(బి) హత్య చేయడానికి నేరపూరిత కుట్ర చేసినందున జీవిత కారాగార శిక్ష, సాక్ష్యాలను తారుమారు చేసినందుకుగాను ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,సెక్షన్ 404 మృతి చెందిన వారిపైన ఉన్న ఆస్థిని నిజాయితీ లేకుండా మోసపూరితంగా తీసుకోవడం నేరంకుగాను మూడు సంవత్సరాల కఠిన జైలుశిక్ష లు విదిస్తూ జడ్జి తీర్పును ప్రకటించారు.శిక్షలన్నీ ఏకకాలంలో అనుభవించాలని సెషన్స్ జడ్జి భారత లక్ష్మీ తమ తీర్పులో పేర్కొన్నారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలకు సమగ్ర విద్య,రైతులకు మెరుగైన మార్కెట్ సేవలు

- పెబ్బేరులో నూతన భవిత కేంద్రం, మార్కెట్ యార్డు అదనపు కార్యాలయ గదులు ప్రారంభం
- విద్య, వ్యవసాయ రంగాల మౌలిక వసతుల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 18 మీ వార్త

పెబ్బేరు న్యూస్ : విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు అవసరమైన సహాయ సేవలను అందించడం, రైతులకు మార్కెట్ యార్డుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.శుక్రవారం పెబ్బేరు పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నూతన నిర్మాణాలను ప్రారంభించారు.

**ప్రత్యేక అవసరాల పిల్లలకు అండగా 'భవిత' కేంద్రం...**

పెబ్బేరు పాఠశాలలో నూతనంగా నిర్మించిన భవిత కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులను గుర్తించి, వారి సామర్థ్యాలకు అనుగుణంగా విద్య, శిక్షణతో పాటు అవసరమైన సహాయక సేవలను అందించేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు.స్పీచ్, ఫిజియోథెరపీ, కమ్యూనికేషన్, స్వయం ఆధారిత నైపుణ్యాల అభివృద్ధితో పాటు పాఠశాల విద్యకు అనుసంధానం చేసే సేవలు అందించేందుకు భవిత కేంద్రం దోహదపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రతి చిన్నారికి సమాన విద్యా అవకాశం,ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను విద్యకు దూరం కాకుండా వారి ప్రతిభను గుర్తించి, సామర్థ్యాలకు అనుగుణంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని



ఎమ్మెల్యే అన్నారు. ప్రతి చిన్నారికి సమాన విద్యా అవకాశాలు కల్పించి వారి ప్రతిభను వెలికితీయడమే సమగ్ర విద్య లక్ష్యమని తెలిపారు.

**రైతులకు మరింత మెరుగైన మార్కెట్ సేవలు...**

అనంతరం పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.44 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు కార్యాలయ గదులను ఎమ్మెల్యే ప్రారంభించారు. మార్కెట్ యార్డు పరిపాలనా కార్యకలాపాలకు అదనపు వసతులు అందుబాటులోకి రావడంతో అధికారులు, సిబ్బంది తమ విధులను మరింత సౌకర్యవంతంగా నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు.రైతులు, వ్యాపారులకు అవసరమైన సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ఈ అదనపు కార్యాలయ గదులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.మార్కెట్ మౌలిక వసతుల బలోపేతంపై దృష్టి,వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించేందుకు మార్కెట్ యార్డుల్లో మౌలిక వసతులను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే అన్నారు. రైతులకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా



ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.

**విద్య,వ్యవసాయం,మౌలిక వసతులకు ప్రాధాన్యం...**

నియోజకవర్గంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్య, వ్యవసాయం, మౌలిక వసతుల రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు అవసరమైన సహాయ సేవలు అందించడంతో పాటు రైతులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమాల్లో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మార్కెట్ యార్డు అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇందిరా, అధ్యక్షులు కోదండరామిరెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, యుగేందర్ రెడ్డి, పేపర్ల రాంరెడ్డి, రాములు యాదవ్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## అన్నారంలో ఫ్రైడే డ్రైడే,దోమల నివారణపై అవగాహన

- పరిసరాల పరిశుభ్రతతోనే కీటక జనిత వ్యాధులకు చెక్
- మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఇంటింటా నిల్వ నీటిని తొలగించాలి.. ఆరోగ్య సిబ్బంది సూచనలు

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 18 మీ వార్త

పానగల్ మండలం,అన్నారం: వర్షాకాలంలో కీటక జనిత వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. అన్నారం గ్రామంలో మండల వైద్యాధికారి పరిమళ మరియు గ్రామ సర్పంచ్ వహీద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యాధికారి మైథిలి, హెల్త్ అసిస్టెంట్లు రామచందర్, కమల, పంచాయతీ కార్యదర్శి పార్వతితో కలిసి గ్రామంలోని ఇళ్లను, పరిసరాలను పరిశీలిస్తూ ప్రజలకు పలు సూచనలు, సలహాలు అందించారు.ఇంట్లో నీరు నిల్వ ఉంటే దోమల పెరుగుదలకు అవకాశం,మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి కీటక జనిత వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బంది ప్రజలకు సూచించారు. ముఖ్యంగా ఇంట్లోని నీటి తొట్టెలు, మంచినీటి పాత్రలు, ఇతర నీటి నిల్వలను వారానికి కనీసం ఒకసారి శుభ్రం చేసి పాత నీటిని పారబోసి కొత్త నీటిని నింపుకోవాలని సూచించారు.నిల్వ నీటిలో దోమల లార్వా వృద్ధి చెందే అవకాశం ఉన్నందున నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు.



**కొబ్బరి బోండాలు,పాత టైర్లు,ప్లాస్టిక్ డ్రమ్ములపై అప్రమత్తత...**

ఇళ్ల పరిసరాల్లో నిర్లక్ష్యంగా పడేసిన కొబ్బరి బోండాలు, పాత టైర్లు, వాడని ప్లాస్టిక్ డ్రమ్ములు, పూల కుండీలు, ఎయిర్ కూలర్లు, పగిలిన మట్టి కుండలు, మట్టి చిప్పలు, ఇతర వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వర్షపు నీరు చిన్నపాటి వస్తువుల్లోనూ నిల్వ ఉండి దోమల సంతతి పెరగడానికి కారణమయ్యే అవకాశం ఉందని వివరించారు.

**గ్రామ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి...**

వర్షాకాలంలో గ్రామాల్లో అపరిశుభ్ర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పరస్పర సమన్వయంతో పారిశుద్ధ్య పనులు నిరంతరం చేపట్టాలని సూచించారు. చెత్త పేరుకుపోకుండా, మురుగు నీరు నిల్వ లేకుండా, నీటి నిల్వ ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈగలతోనూ వ్యాధుల ప్రమాదం, పరిసరాల్లో అపరిశుభ్రత కారణంగా ఈగలు పెరిగే అవకాశం ఉందని, తద్వారా అతిసారం, టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం



ఉంటుందని ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. తాగునీరు, ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.డెంగ్యూ బాధిత కుటుంబాలను పరామర్శించిన సిబ్బంది.కార్యక్రమంలో భాగంగా గతంలో డెంగ్యూ పాజిటివ్ వచ్చి కోలుకున్న కుటుంబ సభ్యులను ఆరోగ్య సిబ్బంది కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. పరిసరాల్లో దోమల వృద్ధికి అవకాశం లేకుండా తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రజల భాగస్వామ్యంతోనే వ్యాధుల నియంత్రణ.వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటి పరిసరాల పరిశుభ్రత, నీటి నిల్వల తొలగింపు, పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజలు చురుకుగా భాగస్వాములు కావాలని ఆరోగ్య సిబ్బంది పిలుపునిచ్చారు. మన ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల వృద్ధిని అడ్డుకోవచ్చు" అని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు...

# ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు పక్కదారి పట్టకుండా పర్యవేక్షించాలి







- నిధులు ఇతర అవసరాలకు మళ్లిస్తే చర్యలు తప్పవు : ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రతి ఒక్కరినీ గౌరవించడం అధికారుల బాధ్యత
- ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయం అవసరం

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 18 మీ వార్త**

వనపర్తి టౌన్ న్యూస్ : ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం కేటాయించిన ఉప ప్రణాళిక నిధులు నిర్దేశిత ప్రయోజనాలకే వినియోగించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన నిధులను ఇతర సాధారణ అవసరాలకు లేదా సంబంధం లేని కార్యక్రమాలకు మళ్లించేందుకు ఎలాంటి అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. శుక్రవారం వనపర్తి జిల్లాకు వచ్చిన కమిషన్ చైర్మన్కు కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సునీతారెడ్డి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఆయన సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అర్జీదారులతో మర్యాదగా వ్యవహరించాలి, ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రతి ఒక్కరినీ గౌరవించడం అధికారుల బాధ్యత అని బక్కి వెంకటయ్య అన్నారు. అర్జీదారుల పట్ల మర్యాదగా వ్యవహరించి, వారి సమస్యలను సావధానంగా విని, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలపై నమ్మకం కలిగేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై ప్రత్యేక దృష్టి, ఎస్సీ, ఎస్టీలపై నమోదైన కేసుల్లో బాధితులకు చట్ట ప్రకారం న్యాయం జరిగేలా పోలీసు అధికారులు వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసులను పెండింగ్లో ఉంచకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్పీకి సూచించారు. కేసుల దర్యాప్తు, బాధితులకు పరిహారం అందించే ప్రక్రియలో సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎఫ్ఎస్ఎల్ కేసుల పెండింగ్పై ప్రత్యేక డ్రైవ్, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్)కు పంపిన కేసులు పెండింగ్లో లేకుండా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని చైర్మన్ సూచించారు. భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను కూడా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిహారాలు పెండింగ్లో ఉంటే నివేదిక ఇవ్వాలి, వివిధ కేసుల్లో ఎస్సీ, ఎస్టీ బాధితులకు అందాల్సిన పరిహారంతో పాటు విదేశీ విద్యకు సంబంధించిన ఆర్థిక సహాయం, కులాంతర వివాహాలకు సంబంధించిన ప్రోత్సాహకాలు తదితర ప్రయోజనాలు పెండింగ్లో లేకుండా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఏవైనా పరిహారాలు పెండింగ్లో ఉంటే వాటి పూర్తి వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 22న ముఖ్యమంత్రితో జరిగే సమావేశంలో పెండింగ్ అంశాలను చర్చించి నిధుల విడుదలకు చొరవ తీసుకుంటామని తెలిపారు. సంక్షేమ పథకాలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలి. ఎస్సీ, ఎస్టీల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, విద్యా, ఉపాధి పథకాలపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలు, పబ్లిక్ స్కూళ్లలో సీట్లు, ఉన్నత విద్య, విదేశీ విద్యకు అందించే ఆర్థిక సహాయం, భూమి ఆధారిత పథకాలు, ఇతర సంక్షేమ పథకాల వివరాలను అర్హులకు తెలియజేసి సద్వినియోగం చేసుకునేలా అధికారులు సహకరించాలని అన్నారు.

రిజర్వేషన్లు, రోస్టర్ విధానం పక్కాగా అమలు చేయాలి, జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు సంబంధించిన రిజర్వేషన్ నిబంధనలు, రోస్టర్ విధానం, రిజర్వేషన్ రిజిస్టర్లను నిబంధనల ప్రకారం నిర్వహించాలని చైర్మన్ ఆదేశించారు.

రిజర్వేషన్ల అమలులో ఎలాంటి అవకతవకలు, అన్యాయాలకు అవకాశం లేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సబ్ప్లాన్ నిధులపై నిరంతర పర్యవేక్షణ, ఎస్సీ, ఎస్టీ సబ్ప్లాన్ కింద కేటాయించే నిధులు పూర్తిస్థాయిలో అర్హులైన వర్గాలకు చేరేలా పర్యవేక్షణ ఉండాలని బక్కి వెంకటయ్య అన్నారు. కేటాయించిన బడ్జెట్కు అనుగుణంగా నిధులను సక్రమంగా వినియోగించాలని సూచించారు. నిధుల వినియోగంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యం, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సీసీ రోడ్లు, అంతర్గత రహదారులు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్అండ్బీ తదితర శాఖల అధికారులకు సూచించారు. అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని తెలిపారు.

**అవుట్సోర్సింగ్లో ఎస్టీలకు అవకాశాలు కల్పించాలి...**

అవుట్సోర్సింగ్ ఏజెన్సీల నియామకాల్లో ఎస్టీలకు కూడా తగిన అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు అవసరమైన భద్రతా పరికరాలు, రక్షణ సౌకర్యాలు కల్పించడంతో పాటు జీతాలు సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు. పెండింగ్ బకాయిలు ఉంటే పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అన్నారు.



అటవీ భూముల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తాం, జిల్లాలోని అటవీ భూములకు సంబంధించిన సమస్యలను ఈ నెల 22న ముఖ్యమంత్రితో జరిగే సమావేశంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వివరాలను అందించాలని చైర్మన్ సూచించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

**వనపర్తిలో అంబేడ్కర్ కళాభవనం, ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిల్...**

వనపర్తిలో అంబేడ్కర్ కళాభవనం ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని బక్కి వెంకటయ్య తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసేందుకు కూడా చర్యలు చేపడతామని చెప్పారు. సొంత భవనాలు లేని అంగన్వాడీల వివరాలు సేకరించాలి, జిల్లాలో సొంత భవనాలు లేని అంగన్వాడీ కేంద్రాల వివరాలను సేకరించి, కొత్త భవనాల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు, నివేదికలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అర్హత ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు వి.బి.జి. రామ్జీ కింద కొత్త భవనాలు మంజూరయ్యేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి నెల సివిల్ రైట్స్ డే నిర్వహించాలి, ప్రతి నెల తప్పనిసరిగా సివిల్ రైట్స్ డే నిర్వహించాలని చైర్మన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లతో పాటు ఎస్ఐలు, ఇతర సంబంధిత అధికారులు తప్పనిసరిగా పాల్గొనేలా చూడాలని సూచించారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించి ఎస్సీ, ఎస్టీల సమస్యలు, కేసుల పురోగతిని సమీక్షించాలని తెలిపారు. శాఖల మధ్య సమన్వయంతో సమస్యలకు పరిష్కారం, ఎస్సీ, ఎస్టీల సామాజిక, న్యాయపరమైన సమస్యల పరిష్కారంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషన్ చైర్మన్ సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, నిధులు, చట్టపరమైన రక్షణలు అర్హులైన వారికి పూర్తిస్థాయిలో అందేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు లక్ష్మణ్, రాంబాబు నాయక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రాంజీ రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సిరాజుద్దీన్, సామాజికవేత్త గంధం నాగరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు...

# ఉద్యమ కార్యకర్త గున్నన్నకు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పరామర్శ







- ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి
- మెరుగైన వైద్యం అందించాలని కుటుంబ సభ్యులకు సూచన
- ఉద్యమ కార్యకర్తలకు అండగా ఉంటాం
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 18 మీ వార్త**

రాజాపేట న్యూస్ : వనపర్తి మండలం రాజంపేట గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ బీఆర్ఎస్ కార్యకర్త రాజంపేట గొల్ల గున్నన్న అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై ఆరా, గున్నన్నను కలిసిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం అందుతున్న వైద్యం, ఆరోగ్య పరిస్థితి తదితర వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మెరుగైన వైద్య చికిత్స అందేలా చూడాలని కుటుంబ సభ్యులకు సూచించారు. అండగా ఉంటాం, భరోసా, అనారోగ్యంతో ఉన్న గున్నన్నకు ధైర్యం చెబుతూ, ఈ సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని నిరంజన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఉద్యమ సేవలను గుర్తు చేసుకున్న మాజీ మంత్రి, ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ సమయంలో గున్నన్న చేసిన సేవలను నిరంజన్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఉద్యమ సమయంలో పార్టీ కార్యకర్తలు, ఉద్యమకారులు చేసిన కృషి కీలకమైందని పేర్కొన్నారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. మాజీ మంత్రి వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఈ పరామర్శ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కే. మాణిక్యం, సింగిల్ విండో అధ్యక్షులు రఘువరన్‌రెడ్డి, మాధవరెడ్డి, చిట్యాల రాము, మాజీ సర్పంచ్ జయరాములు, వెంకటేష్ నాయక్, చందు నాయక్, అశోక్ తదితర స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



**చిట్యాల సెప్టెంబర్ 18 మీవార్త**

చిట్యాల మండల కేంద్రంలోని గణేష్ వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రోజున వర్తక సంఘం ఆధ్వర్యంలో కుంకుమ పూజ అన్న ప్రసాద కార్యక్రమాలు చేపట్టారు మండల కేంద్రంలోని ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలో పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ వ్యాపార కార్యకలాపాలు చక్కగా జరగాలని, కుటుంబ సభ్యులు చల్లగా ఉండాలని ఆ దేవుడిని వేడుకున్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సుమారు 1000 మందికి అన్న ప్రసాదం అందించినట్లు సంఘం అధ్యక్షుడు గుర్రపు తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి చిలగాని నాగరాజు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సామల రమేష్, ప్రధాన కార్యదర్శి బుర్ర సురేష్, కోశాధికారి మైదం శ్రీకాంత్, కమిటీ సభ్యులు క్యాతం రమేష్, చింతకింది దశరథం, చింతల రాజేందర్, కేంసారపు ప్రభాకర్, క్యాతరాజు మల్లేష్, వీణవంక శ్రీదేవి, చిలుముల రాజేందర్, మాడిశెట్టి తిరుపతి, వల్లాల ప్రవీణ్, ఉయ్యాల రమేష్, సరిగొమ్ముల రాజేందర్, తాటిపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు..

## వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్





**చిల్కానగర్, సెప్టెంబర్ 18 ( మన మీ వార్త):**

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉమ్మడి చిల్కానగర్ డివిజన్ పరిధిలోని సాయిరాం నగర్ కాలనీ, బీరప్పగడ్డ శ్రీనగర్ కాలనీతో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. అనంతరం మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ, విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంపై గణనాథుని కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.

## రెవెన్యూ దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా గడువులోగా పరిష్కార చర్యలు చేపట్టాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**మన మీ వార్త సెప్టెంబర్ 18 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**





రెవెన్యూకు సంబంధించిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉండకుండా నిర్ణీత గడువులోగా పరిష్కార చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా నడికూడ మండల తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న భూభారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. దరఖాస్తుల పరిశీలన, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి తహసీల్దార్ రాణి, ఇతర అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యాలయంలోని రికార్డు రూము నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. రికార్డు రూముకు సంబంధించిన పలు అంశాలను తహసిల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. నడికూడలో నిర్మాణంలో ఉన్న పాల శీతలీకరణ కేంద్రం భవనం పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ధర్మారం--నడికూడ మధ్య కొత్తగా నిర్మించిన బ్రిడ్జిని కలెక్టర్ పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ, ఇతర శాఖల అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మహా గణనాథునికి ప్రత్యేక పూజలు.. మహా అన్నదానం

**జవహర్ నగర్, సెప్టెంబర్ 18 :(వార్త ప్రతినిధి)**





మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ జవహర్ నగర్ పరిధిలోని గబ్బిలాల పేటలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శ్రీ మల్లికార్జున స్వామి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణనాథునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులు, స్థానికుల కోసం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ ఎస్టీ మోర్చా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామ్ నాయక్ విచ్చేసి మహా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఏడాది గణనాథుని ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని, ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కె. నవీన్, గోదా సంపత్ కుమార్, ఎరుమల్ల చందు, బైరయ్య, సంపత్, హరీష్, బెరప్ప, ప్రవీణ్, శ్రీనివాస్, కోటేశ్వర్, శగ అనిల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సి.కె.ఎం. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్





**మన మీ వార్త సెప్టెంబర్ 18 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం వరంగల్ ఉర్సు మట్వాడలోని సి.కె.ఎం. అనుబంధ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్ లోని మిషనరీస్ ఎలా ఉన్నాయి ఆసుపత్రి స్లాబ్ మరియు ఇతర పరిసరాల తో పాటు అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చేపడుతున్న ఏర్పాట్లు, ఆసుపత్రి పనితీరును సమీక్షించారు. ఆసుపత్రి ప్రాంగణం లో ఉన్న జిల్లా ఔషద గిడ్డంగి నిర్వాహంఢ్ అస్తవ్యస్తంగా అమర్చిన తీరుకు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమ పద్ధతిన ఆర్డర్ వైజ్ గా ఉండేలా చూడాల్సిన లాబ్ ఆపరేటర్ ను ఆదేశించారు.

ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. లక్ష్మీదేవి, ఇన్‌చార్జ్ ఆర్ఎంఓ డాక్టర్ కె. సత్యజీత్ రే ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి కలెక్టర్‌కు వివరించారు. ఈ తనిఖీలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. లక్ష్మీదేవి, ఇన్‌చార్జ్ ఆర్ఎంఓ డాక్టర్ కె. సత్యజీత్ రే , ఖిలా వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## వైద్యసేవలకే పరిమితం కాదు.. సేవలోనూ ముందంజ!

- లైఫ్‌స్పాన్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం



**మీ వార్త / కుత్బుల్లాపూర్ :**

వైద్య సేవలతో పాటు సామాజిక బాధ్యతలోనూ తనదైన ముద్ర వేస్తున్న లైఫ్‌స్పాన్ హాస్పిటల్ మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆస్పత్రి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆస్పత్రికి వచ్చే రోగుల సహాయకులు, పేదలు, స్థానిక ప్రజలకు ఉచితంగా భోజనం అందించారు. కార్డియాక్ స్పెషలిస్టులు, ఆస్పత్రి డైరెక్టర్లు డాక్టర్ ప్రేమ్ కుమార్, డాక్టర్ అనిల్‌తో పాటు కర్రె రాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొని స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా పలువురు ఆస్పత్రి సేవలను అభినందించారు. డైరెక్టర్లు డాక్టర్ ప్రేమ్ కుమార్, డాక్టర్ అనిల్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారికి వైద్య సేవలు అందించడంతో పాటు, అవసరమైన వారికి సామాజిక సేవల ద్వారా అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. వైద్య రంగంలో సేవాభావం, సామాజిక బాధ్యతకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో లైఫ్‌స్పాన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, స్థానిక యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భ్రమరాంబిక అమ్మవారికి బంగారు కానుక

**పటాన్ చేరు సెప్టెంబర్ 18 మీ వార్త ప్రతినిధి :**

- మూడు తులాల బంగారు నెక్లెస్ సమర్పణ..
- రెయిన్బో మెడోస్ బీరంగూడకు చెందిన వి. శ్రీధర్ కుమార్ కుటుంబ సభ్యుల భక్తి కానుక




పటాన్‌చెరు నియోజకవర్గం బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో కొలువైన శ్రీ భ్రమరాంబిక అమ్మవారికి భక్తులు మూడు తులాల బంగారు నెక్లెస్‌ను కానుకగా సమర్పించారు. రెయిన్బో మెడోస్, బీరంగూడకు చెందిన వి. శ్రీధర్ కుమార్ కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో ఈ బంగారు నెక్లెస్‌ను అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, ఆలయ అధికారుల సమక్షంలో శ్రీధర్ కుమార్ కుటుంబ సభ్యులు మూడు తులాలబంగారు నెక్లెస్‌ను ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాద్‌కుఅందజేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలునిర్వహించి, నెక్లెస్‌ను అమ్మవారి అలంకరణ కోసం ఆలయానికి అందించారు. భక్తుల విశ్వాసం, ఆధ్యాత్మిక భావనలకు ప్రతీకగా ఇలాంటి కానుకలు నిలుస్తాయని ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ తెలిపారు. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం భక్తుల సహకారం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# బీరం లక్ష్మారెడ్డికి కన్నీటి వీడ్కోలు

- అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని ఓదార్చిన నేతలు
- ప్రజా సమస్యలపై కలిసి పోరాడాం మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 18 మీ వార్త**





కొల్లాపూర్ న్యూస్ : కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి తండ్రి బీరం లక్ష్మారెడ్డి అంతిమ యాత్రలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. లక్ష్మారెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్న ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.
లక్ష్మారెడ్డి మృతి తీవ్రంగా కలచివేసింది,ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ లక్ష్మారెడ్డి మృతి తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. ఆయనతో కలిసి ప్రజా సమస్యలపై పనిచేసిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి లక్ష్మారెడ్డి చేసిన కృషిని కొనియాడారు.మాజీ సర్పంచ్‌గా సింగిల్ విండో అధ్యక్షుడిగా సేవలు,లక్ష్మారెడ్డి మాజీ సర్పంచ్‌గా, సింగిల్ విండో అధ్యక్షుడిగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పనిచేశారని నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రజలతో మమేకమై ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేశారని గుర్తు చేసుకున్నారు.
హర్షవర్ధన్‌రెడ్డికి ధైర్యం చెప్పిన నిరంజన్‌రెడ్డి,తండ్రిని కోల్పోయిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని నిరంజన్‌రెడ్డి ఓదార్చారు. ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. లక్ష్మారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.కుటుంబానికి నేతల పరామర్శ,లక్ష్మారెడ్డి అంతిమ యాత్ర, అంత్యక్రియల్లో పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు.నివాళులు అర్పించిన వారిలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మర్రి జనార్ధన్‌రెడ్డి, అలా వెంకటేశ్వర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, రంగినేని అభిలాష్‌రావు, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.లక్ష్మారెడ్డి సేవలను స్మరించుకున్న నేతలు, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించిన నాయకుడిగా లక్ష్మారెడ్డి సేవలను పలువురు నేతలు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి కుటుంబానికే కాకుండా సన్నిహితులు, అభిమానులకు తీరని లోటుగా పేర్కొన్నారు...

# మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను వెంటనే నిర్మించేలా చర్యలు

- లబ్ధిదారులను ఒప్పించి నిర్మాణాలు ప్రారంభించాలి కలెక్టర్
- డబ్బుల్లేని నిరుపేదలకు ఎస్‌హెచ్‌జీ ద్వారా బ్యాంకు రుణాలు
- గుడిసెలు, రేకుల ఇళ్లను గుర్తించి అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు
- డెంగ్యూ నివారణకు ప్రతి శుక్రవారం డ్రైడే పకడ్బందీగా నిర్వహించాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 18 మీ వార్త**





వనపర్తి టౌన్ న్యూస్ : జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనప్పటికీ నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులతో మాట్లాడి, వారిని ప్రోత్సహించి ఇళ్ల నిర్మాణాలు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఎంపీడీవోలను ఆదేశించారు.శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలతో ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ పథకం కింద మంజూరైన భవనాలకు స్థల సేకరణ, డెంగ్యూ నివారణ, ఎస్ఐఆర్ ప్రక్రియ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.మంజూరైనా ఇల్లు కట్టుకోలేదా? కారణాలు తెలుసుకోవాలి,జిల్లాలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనప్పటికీ కొంతమంది ఇప్పటివరకు నిర్మాణ పనులు ప్రారంభించలేదని కలెక్టర్ తెలిపారు. అలాంటి లబ్ధిదారులను గుర్తించి, ఇంటి నిర్మాణం ప్రారంభించకపోవడానికి గల కారణాలను తెలుసుకుని, అవసరమైన సహకారం అందిస్తూ నిర్మాణాలు చేపట్టేలా చూడాలని ఎంపీడీవోలను ఆదేశించారు.డబ్బులు లేని లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు,ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇళ్ల నిర్మాణం ప్రారంభించలేని నిరుపేద లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకం ద్వారా ఇల్లు మంజూరైనా ఆర్థిక ఇబ్బందులతో నిర్మాణం ఆగిపోకుండా క్షేత్రస్థాయిలో అధికారులు చొరవ చూపాలని అన్నారు.గుడిసెలు.. రేకుల ఇళ్లపై ప్రత్యేక సర్వే,గ్రామాల్లో గుడిసెలు, పైకప్పులు లేని ఇళ్లు, రేకుల ఇళ్లు ఉన్న కుటుంబాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.



అర్హత ఉన్న నిరుపేద కుటుంబాలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని సూచించారు.ఇప్పటికే ఇళ్ల గోడలు నిర్మించుకుని పైకప్పు లేకుండా ఉన్న పేద కుటుంబాలను కూడా గుర్తించి, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద పైకప్పు ఏర్పాటు చేసుకునేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఉపాధి హామీ భవనాలకు స్థలాలు గుర్తించాలి.ఉపాధి హామీ పథకం కింద మంజూరైన అంగన్‌వాడీ భవనాలు, వీఓ భవనాలు, గోదాముల నిర్మాణాలకు అవసరమైన స్థలాలను వెంటనే గుర్తించి నివేదికలు సమర్పించాలని తహసీల్దార్లు, ఎంపీడీవోలను ఆదేశించారు.
స్థలాల గుర్తింపులో ఇప్పటికే చాలా ఆలస్యం జరిగిందని, ఇకపై జాప్యం లేకుండా గ్రామాల్లో స్థల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.డెంగ్యూపై అప్రమత్తంగా ఉండాలి, జిల్లాలో డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.డెంగ్యూ కేసు వస్తే వెంటనే చర్యలు.ఎక్కడైనా డెంగ్యూ పాజిటివ్ కేసు నమోదైతే అధికారులు అప్రమత్తమై బాధితుడి ఇంటి చుట్టుపక్కల పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైన చోట్ల పరిసర ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించి, వ్యాధి వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో జాప్యం వద్దు, ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా, నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రక్రియకు సంబంధించిన పనులను వేగవంతం చేసి, ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా క్షేత్రస్థాయి పర్యవేక్షణ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నుంచి నిర్మాణం పూర్తయ్యే వరకు లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని, అదే సమయంలో అర్హులైన పేద కుటుంబాలను గుర్తించే ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. గ్రామస్థాయిలో అధికారుల పర్యవేక్షణ మరింత బలోపేతం చేసి, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్. ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్‌కుమార్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పీడీ హౌసింగ్ విటోబా, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు...

# నేరాలను అదుపు చేయడంలో సీసీ కెమెరాలు పాత్ర ఎంతో కీలకం

- ఒక్కో సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం
- డీఎస్పీ సంపత్ రావు

**చిట్యాల సెప్టెంబర్ 18 మీవార్త**



నేరాలను అదుపు చేయడంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమని, ఒక్కో సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, నిఘా నేత్రాలు గ్రామాలలో దొంగతనాలు జరగకుండా, నేరాలను అదుపు చేయడంతో పాటు గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దోహదపడతాయని భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు తెలిపారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఎస్ఐ ముప్పు సురేష్ సూచనల మేరకు గ్రామ సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి నేతృత్వంలో గ్రామ ప్రముఖులు సీసీ కెమెరాల ఏర్పాటుకై విరాళాలను సేకరించి ఇవ్వడంతో...సర్పంచ్ గ్రామంలోని ముఖ్య కూడళ్లలో 15 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. కాగా శుక్రవారం మొట్లపల్లి గ్రామంలో మొగుళ్లపల్లి ఎస్ఐ ముప్పు సురేష్ నేతృత్వంలో సీసీ కెమెరాల ఏర్పాటు, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై యువకులకు, ప్రజలకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, చిట్యాల సీఐ సతీష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను డీఎస్పీ సంపత్ రావు రిబ్బన్ కట్ చేసి సీసీ కెమెరాల నిఘా వ్యవస్థను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సీసీ కెమెరాల ఏర్పాటు వలన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, దొంగతనాలను అరికట్టడం, నేరాలను అదుపులో ఉంచడం, గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయన్నారు. అదేవిధంగా మత్తు పదార్థాల వినియోగం వలన యువకులు వారి బావి భారత జీవితాన్ని సర్వనాశనం చేసుకుంటున్నారని, విద్యార్థి దశలోనే యువకులు డ్రగ్స్ బారిన పడి వారి అమూల్యమైన జీవితాన్ని కోల్పోతున్నారని, మత్తు పదార్థాల వాడకంతో యువకులు నేరాలు చేస్తూ..సర్వస్వం కోల్పోయి..కుటుంబాలను వీధిన పడేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు విద్యార్థులపై ఎప్పటికప్పుడు శ్రద్ధ పెడుతూ..వారి కదలికలను గమనించాలని, విద్యార్థులు డ్రగ్స్ వైపు కాకుండా చదువుల వైపు మొగ్గు చూపే విధంగా చొరవ చూపాలని, తరగతి గదిలో ఉపాధ్యాయులు, ఇంటి వద్ద తల్లిదండ్రులు విద్యార్థులపై శ్రద్ధ వహించి..వారి జీవితాలను దేశ భవిష్యత్తు కోసం తీర్చిదిద్దాలన్నారు. మొగుళ్లపల్లి మండలంలోని ఆయా గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఎస్ఐ ముప్పు సురేష్ మండలంలోని ప్రముఖులకు అవగాహన కల్పిస్తూ..సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తున్నందుకు ఆయనను డీఎస్పీ సంపత్ రావు అభినందించారు. పోలీసుల అవగాహనతో ముందుకు వచ్చి విరాళాలను సేకరించుకొని సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్న ప్రజానీకానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భద్రత కోసం ప్రతి ఒక్క పౌరుడు పోలీసులతో కలిసి ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.

# డెంగ్యూ, మలేరియా నివారణకు మున్సిపల్ యంత్రాంగం అప్రమత్తం

- వైరల్ జ్వరాలు ప్రబలుతున్న వార్డుల్లో ప్రత్యేక చర్యలు
- సానిటేషన్, డ్రైనేజీ క్లీనింగ్‌పై అదనపు కలెక్టర్ ఆదేశాలు
- వ్యాధి సోకిన ప్రాంతాల్లో మెడికల్ టీమ్‌లతో పర్యవేక్షణ
- ప్రజలకు వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు ముమ్మరం
- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అధికారి ఖీమ్యా నాయక్

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 18 మీ వార్త





వనపర్తి టౌన్ న్యూస్ : వనపర్తి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలో వైరల్ జ్వరాలు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలను మరింత పటిష్టం చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అధికారులను ఆదేశించారు. వ్యాధుల ప్రభావం ఎక్కువగా ఉన్న వార్డులపై ప్రత్యేక దృష్టి సారించి పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరం చేయాలని సూచించారు. గౌరవ చైర్‌పర్సన్ అధ్యక్షతన, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 11:30 గంటలకు చైర్‌పర్సన్ చాంబర్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 6, 7, 8, 9, 22, 25, 26 వార్డులకు చెందిన కౌన్సిలర్లు, వార్డు అధికారులు, వైద్య సిబ్బందితో వ్యాధుల నియంత్రణపై సమీక్షించారు.వ్యాధుల నియంత్రణకు ముందస్తు కార్యాచరణ,పట్టణంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. దోమల వృద్ధికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రజలకు కూడా పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.

**సానిటేషన్, డ్రైనేజీపై ప్రత్యేక దృష్టి....**

వ్యాధుల వ్యాప్తికి కారణమయ్యే అపరిశుభ్ర పరిస్థితులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం, మురుగు నీరు నిల్వ లేకుండా చూడటం, చెత్తను తొలగించడం వంటి పారిశుధ్య పనులను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు.వ్యాధి సోకిన వారికి వైద్య సేవలు.డెంగ్యూ, మలేరియా లేదా ఇతర వైరల్ జ్వరాలతో బాధపడుతున్న వ్యక్తులను గుర్తించి వారికి అవసరమైన వైద్య సేవలు అందేలా మెడికల్ టీమ్‌లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. వ్యాధి సోకిన ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఏడు వార్డులపై ప్రత్యేక నిఘా...**

వ్యాధుల ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించిన 6, 7, 8, 9, 22, 25, 26 వార్డుల్లో పారిశుధ్య, వైద్య బృందాలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. వార్డు స్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేలా కౌన్సిలర్లు, వార్డు అధికారులు, వైద్య సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.కౌన్సిలర్ల సమస్యలపై సూచనలు. సమావేశంలో పలువురు కౌన్సిలర్లు తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిపై అదనపు కలెక్టర్ తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని సూచించారు.అధికారుల సమన్వయంతో వ్యాధులకు అడ్డుకట్ట,వైద్య, మున్సిపల్, పారిశుధ్య విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ పట్టణంలో వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి, ఎస్ఎల్ఎన్ రమేష్ , మున్సిపల్ కమిషనర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, మేనేజర్, వార్డు అధికారులు, వైద్య సిబ్బంది, సంబంధిత కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు...

# డెంగ్యూ, మలేరియాపై ప్రజలు జాగ్రత్త,25వ వార్డులో కలెక్టర్ పర్యటన

- 'డ్రై డే ఫ్రైడే' కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి
- పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి, నిల్వ నీటిని తొలగించాలని ఆదేశం
- ప్రజల భాగస్వామ్యంతోనే దోమల వ్యాప్తికి అడ్డుకట్ట

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 18 మీ వార్త





వనపర్తి టౌన్ న్యూస్ : వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో నిర్వహించిన 'డ్రై డే ఫ్రైడే', 'సఫాయి అప్నావో--బీమారీ భగావో' డెంగ్యూ, మలేరియా అవగాహన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పరిశీలించారు. వార్డులో పర్యటించిన కలెక్టర్ పారిశుధ్య పరిస్థితులను పరిశీలించి, దోమల వృద్ధికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు.వార్డులో పారిశుధ్య పరిస్థితులపై కలెక్టర్ పరిశీలన, కలెక్టర్ ఆదర్శ్ సురభి 25వ వార్డులోని పలు ప్రాంతాల్లో పర్యటించి డ్రైనేజీలు, నీటి నిల్వ ప్రాంతాలు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, దోమల లార్వా పెరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇంటింటా పరిశుభ్రత, వ్యాధులకు దూరం,ప్రజలు తమ ఇళ్లలో, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాత టైర్లు, కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ వస్తువులు, ఇతర పనికిరాని సామగ్రిలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

డ్రైనేజీల్లో మురుగు నీరు నిలిచిపోకుండా సానిటేషన్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.వైద్య బృందాలతో సమన్వయం,వార్డులో జ్వరాల పరిస్థితి, వైద్య సిబ్బంది చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు, ఇంటింటి సర్వే తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. డెంగ్యూ, మలేరియా అనుమానిత లక్షణాలు ఉన్నవారిని గుర్తించి అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్స అందేలా వైద్య బృందాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సఫాయి అప్నావో--బీమారీ భగావో'కు ప్రజల సహకారం.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. మున్సిపల్ సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టడంతో పాటు ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా నీటి నిల్వలను తొలగించడం, చెత్తను నిర్దేశిత ప్రాంతాల్లోనే వేయడం, డ్రైనేజీలను ఆక్రమించకుండా చూడటం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు.వ్యాధుల నియంత్రణకు సమష్టి కృషి, డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులను అరికట్టేందుకు వైద్య, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించి, వార్డు స్థాయిలో ఫలితాలను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ , మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...

# వెదురును పెంచుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

- ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ సెప్టెంబర్ 18 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





వెదురు పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, ఆర్థికాభివృద్ధికి దోహదపడే విలువైన సహజ వనరుగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వెదురు ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబర్ 18వ తేదీన ప్రపంచ వెదురు దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించనైనది. వెదురు ప్రకృతికి మిత్రుడు, ప్రజలకు ఉపాధి, భవిష్యత్తుకు భరోసానిచ్చే పునరుత్పాదక సహజ వనరుల్లో ఒకటని పేర్కొన్నారు. తక్కువ సమయంలో వేగంగా పెరిగే స్వభావం, అనేక రకాలుగా వినియోగించుకునే అవకాశం కారణంగా పర్యావరణ, సామాజిక, ఆర్థిక రంగాల్లో వెదురుకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు.

పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర:
వెదురు వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించడంలో సహాయపడటంతో పాటు పచ్చదనాన్ని పెంచుతుందని కలెక్టర్ తెలిపారు.

వెదురు వేర్ల వ్యవస్థ నేలను బలంగా పట్టి ఉంచడం ద్వారా నేల కోతను తగ్గించడంలో సహాయపడుతుందని, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యతకు తోడ్పడుతుందని వివరించారు.

**వాతావరణ మార్పుల నివారణకు దోహదం:**
వెదురు వేగంగా పెరగడం వల్ల తక్కువ సమయంలో అధిక జీవపదార్థాన్ని ఉత్పత్తి చేస్తుందని తెలిపారు. వెదురు ఆధారిత ఉత్పత్తులను దీర్ఘకాలం వినియోగించడం ద్వారా కార్బన్‌ను ఉత్పత్తుల్లో నిల్వ చేయడానికి అవకాశం ఉంటుందని, తద్వారా స్థిరమైన, పర్యావరణహిత అభివృద్ధికి వెదురు దోహదపడుతుందని పేర్కొన్నారు.

**ప్లాస్టిక్‌కు పర్యావరణహిత ప్రత్యామ్నాయం:**
బుట్టలు, చాపలు, కప్పులు, ప్లేట్లు, అలంకరణ వస్తువులు, గృహోపకరణాలు తదితర అనేక ఉత్పత్తులను వెదురుతో తయారు చేయవచ్చన్నారు.



అవసరమైన చోట్ల ప్లాస్టిక్‌కు బదులుగా వెదురు ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించవచ్చని తెలిపారు.
ఇంటి మరియు నిర్మాణ రంగాల్లో వెదురుతో ఫర్నిచర్, కుర్చీలు, టేబుళ్లు, తెరలు, చాపలు, గృహ అలంకరణ వస్తువులు తయారు చేయవచ్చన్నారు. ఆధునిక సాంకేతికతతో బాంబూ బోర్డులు, ప్యానెల్స్‌తో పాటు వివిధ విలువ ఆధారిత ఉత్పత్తులు తయారవుతున్నాయని తెలిపారు. స్కిన్‌కేర్, హెయిర్‌కేర్, పర్సనల్ కేర్ ఉత్పత్తుల్లోనూ వెదురు ఆధారిత పదార్థాల వినియోగం పెరుగుతోందన్నారు.

**ఉపాధి, గ్రామీణ ఆర్థికాభివృద్ధికి అవకాశం:**
వెదురుతో హస్తకళలు, ఫర్నిచర్, గృహోపకరణాలు, అలంకరణ వస్తువులు, ఇతర విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ద్వారా కళాకారులు, చేతివృత్తిదారులు, మహిళా సంఘాలు, చిన్న వ్యాపారులకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని కలెక్టర్ అన్నారు. అనుకూలమైన నేల, వాతావరణ పరిస్థితులు ఉన్న ప్రాంతాల్లో వెదురు సాగును ప్రత్యామ్నాయ వ్యవసాయ కార్యకలాపంగా చేపట్టవచ్చని తెలిపారు.
వేగంగా పెరుగుదల, పునరుత్పాదక స్వభావం కారణంగా వెదురు స్థిరమైన అభివృద్ధికి ముఖ్యమైన సహజ వనరుగా నిలుస్తోందన్నారు.

వెదురు ఒక మొక్క మాత్రమే కాదని, పర్యావరణ పరిరక్షణ, ఉపాధి కల్పన, గ్రామీణ ఆర్థికాభివృద్ధి, స్థిరమైన భవిష్యత్తుకు విలువైన సహజ వనరుగా గుర్తించాలని కలెక్టర్ సూచించారు.
"వెదురును పెంచుదాం -- పచ్చదనాన్ని పెంచుదాం..
ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం..
చేతివృత్తులకు ప్రోత్సాహం కల్పిద్దాం..
గ్రామీణ ఉపాధిని బలోపేతం చేద్దాం..
స్థిరమైన భవిష్యత్తును నిర్మిద్దాం" అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి పుష్పలత ,జడ్పి సీఈఓ వసంత జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బాలాజీ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ఖ

# పోషకాహారంతోనే బిడ్డకు సంపూర్ణ ఎదుగుదల

- గురువాపూర్‌లో పోషణ మహోత్సవం

కాసిపేట, సెప్టెంబర్ 18 : (మన మీ వార్త మండల ప్రతినిధి)




జాతీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం కాసిపేట మండలం గురువాపూర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు




పోషకాహారం ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ చాహకటి సుగుణ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు, చిన్నారుల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవడంతో పాటు అంగన్వాడీ కేంద్రాల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.అంగన్వాడీ సూపర్‌వైజర్ రాధిక మాట్లాడుతూ గర్భధారణ ప్రారంభం నుంచి చిన్నారికి రెండేళ్లు వచ్చే వరకు ఉన్న వెయ్యి రోజులు అత్యంత కీలకమైనవని తెలిపారు. ఈ కాలంలో తల్లి తీసుకునే పోషకాహారం, శిశువుకు అందే సంరక్షణ, ఆరోగ్య సేవలు బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపుతాయని వివరించారు. గర్భిణులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు.అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలలో చిన్ననాటి నుంచే విద్యపై ఆసక్తి పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య పర్యవేక్షణ వంటి సేవలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, నిర్మల, హెల్పర్ రుక్మిణి, ఆశా కార్యకర్త, గర్భిణులు, బాలింతలు, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

# యుసిఎఫ్, ఈఏపి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిడబ్ల్యూఎంసి కమిషనర్ వెంకన్న



మన మీ వార్త సెప్టెంబర్ 18 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



పట్టణాభివృద్ధికి సంబంధించి అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (UCF), ఎక్స్‌టర్నల్లీ ఎయిడెడ్ ప్రాజెక్ట్స్ (EAPs)పై మున్సిపల్ అధికారులకు అవగాహన కల్పించేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (NIUM), హైదరాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం గచ్చిబౌలిలోని ESCI చాణక్య హాల్‌లో ప్రాంతీయ స్థాయి సామర్థ్య నిర్మాణ, ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ కార్యదర్శి, జణహీూ డాక్టర్ టి.కె. శ్రీదేవి నాయకత్వం వహించారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్నతో పాటు తెలంగాణలోని పలువురు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి అవకాశాలు, బాహ్య సహాయంతో చేపట్టే ప్రాజెక్టుల రూపకల్పన, అమలు, నిధుల సమీకరణ తదితర అంశాలపై అధికారులకు ఓరియంటేషన్ అందించారు. ఈ సందర్భంగా జిడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న మాట్లాడుతూ, పట్టణాల సమగ్రాభివృద్ధికి అందుబాటులో ఉన్న నూతన ఆర్థిక వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఖజఖీ, జూూాం వంటి అవకాశాలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా అవసరమైన నిధులను సమీకరించి, వరంగల్ నగరంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన పట్టణ సేవలు అందించేందుకు మరింత సమర్థవంతంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ తరహా సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలు మున్సిపల్ అధికారులకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు

# వివిధ గణేష్ మండపాల్లో మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పూజలు

పటాన్ చేరు సెప్టెంబర్ 18 మీ వార్త ప్రతినిధి :





భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి డివిజన్ పరిధిలోని పలు గణేష్ మండపాలను సందర్శించి, విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓల్డ్ ఎంఐజీ కాలనీలోని లంబోదర యూత్, మన గణేష్ యూత్ అసోసియేషన్, నవభారత్, ఎఫ్ పార్క్, నేతాజీ కమ్యూనిటీ హాల్, వివేకానంద పార్క్ గణేష్ మండపాలతో పాటు బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని గణేష్ మండపాన్ని సందర్శించారు. అలాగే బాంబే కాలనీలోని వీఆర్ యు(వ)సేన గణేష్ మండపం, రామచంద్రాపురంలోని మల్లికార్జున్ నగర్ గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.
ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువతతో కలిసి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా నిర్వహిస్తున్న యువతను సింధు ఆదర్శ్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ ముదిరాజ్, రాకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ కాలనీ ఫేజ్--2 గణేష్ మండపాన్ని సందర్శించిన ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)





**బీరప్పగడ్డ, సెప్టెంబర్ 18 ( మన మీ వార్త):** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బీరప్పగడ్డ డివిజన్‌లోని శ్రీనగర్ కాలనీ ఫేజ్--2లో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) హాజరై గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జిమ్ శ్రీకాంత్ మరియు వారి బృందం ఆహ్వానం మేరకు మండపానికి విచ్చేసిన ఇర్షాద్ ఖాన్, గణేష్ ఉత్సవాల్లో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు, భక్తులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు ప్రజలందరినీ ఐక్యంగా కలిపే ఆధ్యాత్మిక, సామాజిక వేడుకలని అన్నారు. భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో జిమ్ శ్రీకాంత్, రాఖీ, పవన్, సంపత్, రఘు, రమేష్, శివ తదితరులతో పాటు గణేష్ మండపం కమిటీ సభ్యులు, శ్రీనగర్ కాలనీ ఫేజ్--2 పెద్దలు, యువత, మహిళలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## శివాజీ యువసేన అధ్యక్షులు పండ్ల పంపిణీ

- ఆర్ పీ జయంత్ లాల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద




**పరకాల ప్రతినిధి మన మీ వార్త**

హనంకొండ జిల్లా పరకాలలో దేశ ప్రగతి ధ్యేయంగా దేశ ప్రజల జీవితాల్లో వెలుగును నింపడమే లక్ష్యంగా అవిశ్రాంతంగా పనిచేస్తున్న మన నవభారత నిర్మాత నరేంద్ర మోడీ తన 25 ఏళ్ల ప్రజాసేవకు కృతజ్ఞతగా 2047 వికసిద్భారత్ సాధించాలని సంకల్పంతో ముందుకు సాగుతున్న తరుణంలో ఆయన జన్మదిన సందర్భంగా ఈరోజు ఆశీర్వాద దీపం కార్యక్రమంలో భాగంగా వినాయక మండపం వద్ద నమో మోడీ అనే అక్షరాలతో 108 దీపాలను వెలిగించి మన దేశ ఐక్యతను చాటడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి నరేంద్ర మోడీ కేక్ కట్ చేసి అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గాజులనిరంజన్,15వ వార్డు కౌన్సిలర్ కుక్కల విజయ్ కుమార్,12వ వార్డు కౌన్సిలర్ ఆకుల లావణ్య శ్రీధర్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి,బిజెపి ప్రధాన కార్యదర్శులు సంగ పురుషోత్తం,పాలకుర్తి తిరుపతి శివాజీ యువసేన నాయకులు వి రాజేష్,రామ్ నాగరాజ్ ,పొన్నం అర్జున్ ,అఫ్రోజ్, ఎండి ఖాసిం,జిల్లెల్ల రాజకుమార్, దినేష్, మరియు ప్రజలు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీ నాయకుడి

- తల్లీకి నివాళులు అర్పించిన మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయ పాల్ రెడ్డి

**పరకాల ప్రతినిధి మన మీ వార్త**



పరకాల మున్సిపల్ 07 వ వార్డుకి చెందిన బీఆర్ఎస్ నాయకులు గునిగంటి రవి తల్లీ గునిగంటి సుగుణ నిన్నటి రోజున స్వర్గస్తులయ్యారు... ఈరోజు వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి. వీరితో పాటు బీఆర్ఎస్ నాయకులు దుంపేటి నాగరాజు, ఒంటేరు దినేష్ చంద్ర, ఉడుత సుమన్ తదితరులు పాల్గొన్నారు...

## గణేష్ ఘనంగా కుంకుమార్చన, అన్నదాన కార్యక్రమాలు

- మాజీ కౌన్సిలర్లకు ఉత్సవ కమిటీ సన్మానం
- గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా



**పరకాల ప్రతినిధి మన మీ వార్త**

హనంకొండ జిల్లా పరకాలలోమల్లారెడ్డిపల్లి కాలనీలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజలు మరియు అన్నప్రసాద వితరణ కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కౌన్సిలర్లు పాలకుర్తి గోపి, శనిగరపు రజిని నవీన్ ఏఎంసీ మాజీ డైరెక్టర్, నక్క చిరంజీవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక కుంకుమార్చన పూజలు నిర్వహించగా, భక్తులకు, పరకాల ప్రముఖ అడ్వకేట్ తోట పరమేశ్వర్ దంపతులు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గంగుల కిషన్ రెడ్డి, మోటం భద్రయ్య, ఉర్స్ మహేష్ ఎం రమేష్, ఎండి అల్తాఫ్, శ్యామ్, మరియు కాలనీ ప్రముఖులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో క్రెడిట్ ప్లాన్ పురోగతిపై సమీక్ష

- విద్యా రుణం పై అవగాహన పెంచి విద్యార్థులకు సహకరించాలి .. శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్
- బ్యాంకర్లు వారి టార్గెట్స్ సాధించేందుకు కృషి చేయాలి..జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మన మీ వార్త సెప్టెంబర్ 18 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

వరంగల్ జిల్లాలో వార్షిక క్రెడిట్ ప్లాన్ (ఋణ్జా) -- 2026 జూన్ త్రైమాసికం వరకు సాధించిన పురోగతిపై శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గార్ల ఆధ్వర్యంలో డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్,అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్,జడ్పి సీఈఓ వసంత, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం..... గార్లు సమావేశంలో పాల్గొని వివిధ రంగాలకు బ్యాంకులు అందిస్తున్న రుణాలపై సమీక్షించారు. ఈ సమీక్షలో లీడ్ జిల్లా మేనేజర్ గడ్డం జీవన్ కుమార్ జిల్లా ప్రగతిని పిపిటి ద్వారా వివరించారు. జిల్లాలో ప్రాధాన్యతా రంగానికి సంబంధించి 8,640.53 కోట్ల వార్షిక లక్ష్యానికి గాను జూన్ త్రైమాసికం నాటికి 2,228.47 కోట్ల రుణ సాధన నమోదైనట్లు అధికారులు వివరించారు. వ్యవసాయ రంగంలో 6,225.12 కోట్ల లక్ష్యానికి 1,279.38 కోట్లు, మీవీజు రంగంలో 2,203.77 కోట్ల లక్ష్యానికి 924.95 కోట్లు, విద్యా రుణాల్లో 35.50 కోట్ల లక్ష్యానికి 2.32 కోట్లు సాధించినట్లు తెలిపారు. జిల్లాలో SHG రుణాల కింద 718.18 కోట్ల వార్షిక లక్ష్యానికి గాను జూన్ త్రైమాసికం నాటికి 236.61 కోట్ల రుణాలు మంజూరు చేసి 32.95 శాతం సంధించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ గారు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి బ్యాంకులు కీలక పాత్ర పోషించాలని, వ్యవసాయం, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, విద్య తదితర ప్రాధాన్యతా రంగాలకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అలాగే విద్యా రుణాలు పై అవగాహన కల్పించి విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వాలని బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రైతులకు మరియు అవసరం నిమిత్తం వచ్చే లబ్ధిదారులకు సకాలంలో సేవలు అందించాలని, నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసి జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని బ్యాంకర్లకు సూచించారు. వార్షిక క్రెడిట్ పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ యశ్వంత్, రీజినల్ మేనేజర్ / డిప్యూటీ జనరల్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కమలాకర్ గంటి మరియు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# యూపీఐ చార్జీల నుంచి ఎరువులు పురుగుమందులు, విత్తనాల డీలర్లకు మినహాయింపు ఇవ్వాలిది

- పరకాల మండల ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్
- రాష్ట్ర అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు

**పరకాల, సెప్టెంబర్ 18 :**

హనంకొండ జిల్లా పరకాలలో రైతులకు అవసరమైన ఎరువులు, పురుగుమందులు, విత్తనాల విక్రయాలపై ఆధారపడి వ్యాపారం నిర్వహిస్తున్న డీలర్లకు యూపీఐ లావాదేవీలకు సంబంధించిన చార్జీల నుంచి మినహాయింపు కల్పించాలని ది పరకాల మండల ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం డిజిటల్ చెల్లింపుల వినియోగం రోజురోజుకూ పెరుగుతోందని, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లలోనూ రైతులు యూపీఐ ద్వారా చెల్లింపులు చేస్తున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఎరువులు, పురుగుమందులు, విత్తనాల విక్రయాల్లో డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్న నేపథ్యంలో డీలర్లపై అదనపు లావాదేవీ వ్యయాలు పడకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.



రైతులకు అవసరమైన వ్యవసాయ ఇన్‌పుట్స్‌ను సకాలంలో అందించడంలో డీలర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన వ్యాపార లావాదేవీలను ప్రోత్సహించే విధంగా ఎరువులు, పురుగుమందులు, విత్తనాల విక్రయాలకు సంబంధించిన యూపీఐ చెల్లింపులపై డీలర్లకు ప్రత్యేక మినహాయింపు లేదా రాయితీ విధానం అమలు చేయాలని కోరారు.

డీలర్ల సమస్యలను ప్రభుత్వం పరిశీలించి, బ్యాంకులు, డిజిటల్ చెల్లింపు సంస్థలతో సమన్వయం చేసుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను అందించడంతో పాటు డీలర్లపై అనవసరమైన అదనపు ఆర్థిక భారం పడకుండా చూడాలని ఆయన కోరారు.

# పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**పరకాల ప్రతినిధి మన మీ వార్త**

హనంకొండ జిల్లా నడికూడా మండలం రామకృష్ణాపూర్, కంఠాత్మకూర్ గ్రామాలలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు మెరుగ్గా ఉండే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా నడికూడ మండలంలోని రామకృష్ణాపూర్ , కంఠాత్మకూర్ గ్రామాల్లో జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు, తాగునీటి సరఫరాను స్వయంగా పరిశీలించారు. రామకృష్ణాపూర్ లోని మండల ప్రాథమిక పాఠశాల లలో గల అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి కేంద్రం నిర్వహణ, పిల్లలకు అందుతున్న సేవలు, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న వి ఓ భవన పురోగతి ని కుడా చూశారు . అదేవిధంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్ల వివరాల పరిశీలన, అభ్యంతరాల స్వీకరణ తదితర అంశాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కంఠాత్మకూర్ లోని మండల ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. కేంద్రంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల అభ్యసన సామర్థ్యం, విద్యా ప్రగతిని పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ప్రత్యేక బోధన, కేంద్రంలో ఉన్న మౌలిక సదుపాయాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

- మెనూ ప్రకారం వంటలు చేసారా లేదా అని వంటశాల కి వెళ్లి పరిశీలించారు
- గుడ్లు, ఇతర వంట సామాగ్రి సరిపడా నిల్వలు ఉన్నాయా లెవా అని అడి

మహ్మద్ షరీఫ్ కుంటను కలెక్టర్ పరిశీలించి.. కుంట పరిరక్షణకు వీబీజీ రాంజీ పథకం కింద అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో 6వ, 8వ, 10వ తరగతి గదులను జిల్లా కలెక్టర్ సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు.

ఆంగ్ల, తెలుగు భాషలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.

పాఠశాలకు గైర్హాజరైన విద్యార్థుల వివరాలను పరిశీలించి, విద్యార్థులు పాఠశాలకు ఎందుకు హాజరు కావడం లేదనే కారణాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజలకు నిరంతరం సురక్షితమైన తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు అందుతున్న సేవల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.

విద్యార్థుల అభ్యసన స్థాయిని నిరంతరం అంచనా



వేయాలని, విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు.

విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు క్రీడలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. విద్యార్థుల హాజరును మెరుగుపరిచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రగతిని ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా పర్యవేక్షించాలన్నారు. విద్యార్థుల్లో విద్యా సామర్థ్యంతో పాటు క్రీడా, సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందించే విధంగా బోధన కొనసాగించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ సర్పంచ్ పెండ్లి లక్ష్మి, కంఠాత్మకూర్ సర్పంచ్ కొంగంటి తిరుపతి, తహసీల్దార్ రాణి, ఎంపీడీఓ రామకృష్ణ,పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, ఈజీఎస్, విద్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పార్ పల్లి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్య బృందం

**లక్ష్మణ్ చందా సెప్టెంబర్ 18 (మన మీ వార్త)**

మండలంలోని పార్ పల్లి గ్రామంలో గత కొద్ది రోజులుగ వర్షాలు కురుస్తునందున గ్రామీణ ప్రాంతాలలో అంటు వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి తెలుపుతూ, పార్ పల్లి గ్రామంలోవైద్య శిబిరం నిర్వహిస్తూ, జ్వరం తో బాధపడుతున్న వారి నుండి రక్త నమూనాలు సేకరిస్తూ డ్రైడేను జరుపుతూ పారిశుధ్య లోప ము,కలుషిత నీరు దోమల వలన , వివిధ రకముల వ్యాధులు, ప్రబలే అవకాశం ఉంది కాబట్టి వీటిని నిరోధమే నివారణ కన్నా మంచి మేలైన పద్ధతి అని డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి తెలుపుతూ, గృహము యందు మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, డెంగ్యూను అరికట్టే విధంగా నివాస ప్రాంతంలో ఉండే ఖాళీ డబ్బాలు, టైర్లు, కొబ్బరి చిప్పలు, రోళ్లలో నీరు నిలువ ఉండకుండా పొడిగా ఉండేటట్లుగా వారానికి ఒకసారి డ్రై డే ను పాటించాలని, మూతలు ఉంచిన ఆహార పదార్థాలు తినాలని, వ్యాధి లక్షణాలు గురించి సకాలంలో ఆరోగ్య సహాయకులను వైద్యాధికారిని సంప్రదించాలని నిరుపయోగంగా ఉన్న వస్తువు లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత లో భాగంగా ప్రతి ఒక్కరూ భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, ఇండ్లు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలుపుతూ ఈ కార్యక్రమంలో హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ నటరాజ్ గౌడ్, ఆరోగ్య సహాయకుడు శివకృష్ణ గౌడ్, ఏఎన్ఎంలు కళ్యాణి మరియు వనజ ఆశాలు గంగామణి, కల పంచాయతీ సెక్రటరీ పి రాజు పాల్గొన్నారు.



# జవాన్లు లేరట... డ్రైనేజీలు ఎవరు తీయాలి?

- 22వ వార్డులో పారిశుధ్య సమస్యపై కౌన్సిలర్ భర్త ఆవేదన
- పారిశుధ్య సిబ్బంది కొరత...వార్డులో మురుగు కాలువలు బంద్!
- అధికారులకు చెప్పినా స్పందన లేదంటున్న 22వ వార్డు కౌన్సిలర్ భర్త
- ప్రజల కోసం కౌన్సిలర్ భర్తే పారిశుధ్య కార్మికుడయ్యారు!
- జవాన్లు లేరన్న అధికారుల సమాధానంపై ఆగ్రహం
- అధికారులకు చెప్పినా పట్టించుకోరా?
- స్వయంగా డ్రైనేజీలు శుభ్రం చేస్తున్న కౌన్సిలర్ భర్త
- వార్డులో మోరీలు తీయించేవారే లేరా?
- జవాన్లు లేరు...ఏం చేయలేం,అధికారుల సమాధానంపై కౌన్సిలర్ భర్త మండిపాటు

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 18 మీ వార్త






వనపర్తి టౌన్ న్యూస్ : వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో పారిశుధ్య సమస్యపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. వార్డులోని మురుగు కాలువలు, డ్రైనేజీలను సక్రమంగా శుభ్రం చేయించేందుకు సిబ్బంది అందుబాటులో లేరని అధికారులు చెప్పడంతో, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని 22వ వార్డు కౌన్సిలర్ ఏరువా అరుణ భర్త మెకానిక్ శీను స్వయంగా రంగంలోకి దిగినట్లు తెలిపారు. 22వ వార్డులో ధర్మారెడ్డి ఇంటి నుండి డ్రైనేజీ కాలువ నుంచి ఇప్పటివరకు పలు ప్రాంతాల్లో మురుగు కాలువలను కార్మికులను ఏర్పాటు చేసి శుభ్రం చేయించలేదని మెకానిక్ శీను పేర్కొన్నారు. ఈ విషయాన్ని శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, తమ వద్ద జవాన్లు లేరని సమాధానం ఇచ్చారని ఆయన ఆరోపించారు.

**జవాన్లు లేరంటే ప్రజల పరిస్థితి ఏంటి...?**

వార్డులో పారిశుధ్య సిబ్బంది కొరత కారణంగా డ్రైనేజీలు శుభ్రం కాకపోతే ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని మెకానిక్ శీను ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఇక ఎవరినీ ఆశ్రయించకుండా తానే డ్రైనేజీ శుభ్రం చేయాల్సి వచ్చిందని తెలిపారు. వార్డు ప్రజల కోసం తన వంతుగా పనిచేయడం తప్ప తనకు మరో ఉద్దేశం లేదన్నారు.





**కౌన్సిలర్ భర్తే పారిశుధ్య పనుల్లోకి...**

22వ వార్డులో మురుగు కాలువలను శుభ్రం చేసేందుకు మెకానిక్ శీను స్వయంగా పనిలోకి దిగడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా మున్సిపల్ పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు, జవాన్లు డ్రైనేజీలను శుభ్రం చేయాల్సి ఉండగా.సిబ్బంది అందుబాటులో లేరనే కారణంతో ప్రజల సమస్యలు పెండింగ్‌లో పడుతున్నాయని ఆయన ఆరోపిస్తున్నారు.ప్రజలు ఇబ్బంది పడుతుంటే చూస్తూ ఊరుకోలేను. అధికారులు సిబ్బంది లేరని చెబుతున్నారు. అందుకే ప్రజల కోసం నేనే డ్రైనేజీలు శుభ్రం చేస్తున్నాను' అని ఆయన పేర్కొన్నారు.

**ప్రతిపక్ష కౌన్సిలర్ వార్డుకే నిర్లక్ష్యమా...?**

తాను ప్రతిపక్ష హోదాలో ఉన్న కౌన్సిలర్ భర్తగా ఉన్నందునే 22వ వార్డులో సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదనే అనుమానం ప్రజల్లో కలుగుతోందని మెకానిక్ శీను ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఇది తన వ్యక్తిగత సమస్య కాదని, వార్డులో నివసించే ప్రజల పారిశుధ్య సమస్య అని స్పష్టం చేశారు.

మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులు వార్డులోని పరిస్థితిని పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతున్నారు.

**అధికారుల స్పందనపై ప్రశ్నలు...**

వార్డులో పారిశుధ్య సిబ్బంది కొరత ఉంటే ప్రత్యామ్నాయంగా సిబ్బందిని ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఎవరిది? మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సిన వ్యవస్థ ఎందుకు పనిచేయడం లేదు? కౌన్సిలర్ లేదా స్థానిక ప్రజలు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పుడు చర్యలు ఎందుకు తీసుకోలేదు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ప్రజారోగ్యానికి నేరుగా సంబంధించిన పారిశుధ్య అంశంలో సిబ్బంది కొరతను కారణంగా చూపి సమస్యను వదిలేయడం సరైనదేనా అనే దానిపై మున్సిపల్ ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.

**మున్సిపల్ అధికారులే సమాధానం చెప్పాలి...**

22వ వార్డులో ప్రస్తుతం ఎంతమంది పారిశుధ్య కార్మికులు, జవాన్లు విధులు నిర్వహిస్తున్నారు? వార్డుకు కేటాయించిన సిబ్బంది సంఖ్య ఎంత? వాస్తవంగా ఎంతమంది అందుబాటులో ఉన్నారు? ధర్మారెడ్డి ఇంటి నుండి డ్రైనేజీ కాలువ పరిధిలో చివరిసారిగా డ్రైనేజీ పనులు ఎప్పుడు నిర్వహించారు? మురుగు కాలువల శుభ్రతకు షెడ్యూల్ ఉందా? అనే అంశాలపై మున్సిపల్ అధికారులు వివరాలు వెల్లడించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రజల కోసం ఒక ప్రజాప్రతినిధి కుటుంబ సభ్యుడు స్వయంగా డ్రైనేజీ శుభ్రం చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందనే అంశంపై కూడా అధికారులు సమాధానం ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు...

# కొడంగల్‌లో 'పాంచజన్య సంకల్ప సభ'కు పిలుపు

- కోస్గి వేదికగా రాజకీయ శక్తి ప్రదర్శనకు సన్నాహాలు...పోస్టర్ విడుదల

ఉమ్మడి మహబూబ్నగర్ సెప్టెంబర్ 18 మీ వార్త

కొడంగల్/కోస్గి :కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి వేదికగా నిర్వహించనున్న పాంచజన్య సంకల్ప సభ కు సంబంధించి రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఈ నెల 20న కోస్గి కాలేజ్ గ్రౌండ్‌లో మధ్యాహ్నం 2 గంటలకు సభ నిర్వహించనున్నట్లు ప్రచార పోస్టర్‌లో పేర్కొన్నారు. సభకు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులు తరలిరావాలని నిర్వాహకులు పిలుపునిస్తున్నారు. పోస్టర్‌లో ప్రధానంగా కవిత, దామోదర్ గౌడ్ చిత్రాలు,మీరు పంపిన పోస్టర్‌లో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన దామోదర్ గౌడ్ చిత్రాలతో పాటు 'పాంచజన్య సంకల్ప సభ' అనే శీర్షికను ప్రముఖంగా పొందుపరిచారు. సభ కోస్గి గ్రౌండ్‌లో సెప్టెంబర్ 20న మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుందని పోస్టర్ ద్వారా ప్రచారం చేస్తున్నారు.




ఇటీవలే కోస్గిలో నిర్వహించనున్న ఈ సభకు సంబంధించి జడ్చర్ల నియోజకవర్గ నాయకులు కూడా పోస్టర్‌ను విడుదల చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చినట్లు స్థానిక వార్తా కథనాలు పేర్కొంటున్నాయి. కొడంగల్‌పై ప్రత్యేక దృష్టి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో ఈ సభను నిర్వహించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. సభ ద్వారా ప్రజా సమస్యలు, రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణపై తమ వాదనలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్వాహకులు చెబుతున్నారు. కాగా, సభ వేదికగా రాష్ట్ర ప్రభుత్వంపై పలు ఆరోపణలు, విమర్శలు చేస్తామని కల్వకుంట్ల కవిత ఇప్పటికే ప్రకటించినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఇవి ఆమె చేసిన రాజకీయ ఆరోపణలుగా మాత్రమే పేర్కొనాలి; ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు లేదా ప్రత్యర్థుల స్పందనను కూడా వార్తలో చేర్చడం సమతుల్య రిపోర్టింగ్‌కు అవసరం.

**సభకు భారీగా తరలివచ్చేలా కార్యాచరణ...**

కోస్గి సభకు ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రాంతంలోని వివిధ నియోజకవర్గాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులను సమీకరించేందుకు పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. సభ విజయవంతం కోసం గ్రామస్థాయి నుంచి సమన్వయంతో పనిచేయాలని నాయకులు పిలుపునిస్తున్నట్లు స్థానిక కథనం పేర్కొంది...

## ప్రజా సంక్షేమం, పర్యావరణ పరిరక్షణతో పాటు

# గణేష్ ఉత్సవాల భద్రతకు ప్రాధాన్యత

**కరీంనగర్** వీణవంక ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, తెలిపారు.వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవం, ఉచిత కంటి వైద్య శిబిరం, వీణవంక పోలీస్ స్టేషన్‌లో చిల్డ్రన్ పార్కు ప్రారంభోత్సవం కార్యక్రమాల్లో సీపీ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.స్థానిక ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సీపీ ప్రారంభించి, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్కును ప్రారంభించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే పిల్లలు, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ఇటువంటి సౌకర్యాలు ఉపయోగపడతాయని తెలిపారు.గణేష్ మండపాల వద్ద భద్రతా చర్యలు:అనంతరం కోర్కల్ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లోని పలు గణేష్ మండపాలను సీపీ సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. మండపాల వద్ద విద్యుత్, ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులకు సూచించారు. నిమజ్జనం సందర్భంగా భక్తులు అప్రమత్తంగా ఉండాలని, పోలీసుల సూచనలు పాటిస్తూ ప్రశాంతంగా ఉత్సవాలను నిర్వహించాలని తెలిపారు.నిమజ్జన ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ భద్రత, బారికేడింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు అధికారులకు సూచించారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని సీపీ కోరారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ మాధవి, జమ్మికుంట రూరల్ ఇన్‌స్పెక్టర్ వెంకటి, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి, ఇతర పోలీసు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## 21 వ వార్డు బి ఆర్ ఎస్ కంటెస్టెడ్ కౌన్సిలర్ ఒంటేరు చక్రి పరకాల సీఐ ప్రవీణ్ కుమార్ ను శాలువాతో సన్మానించారు

పరకాల ప్రతినిధి మన మీ వార్త



పరకాలకు నూతనంగా వచ్చిన సిఐ ప్రవీణ్ కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన 21 వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ ఒంటేరు చక్రి సాధారణ బదిలీలలో భాగంగా పరకాల సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఏ ప్రవీణ్ కుమార్ ను ఒంటేరు చక్రి ఆధ్వర్యంలో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.
మర్యాదపూర్వకంగా కలిసిన వారు ఉస్మానియా యూనివర్సిటీ రిసెచ్ స్కాలర్ పెండ్యాల విక్రమార్క, స్వేరోస్ హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షులు శనిగరపు రాజేంద్రప్రసాద్,పరకాల 21 వార్డ్ బి.ఆర్.ఎస్ నాయకులు మాదాసి రామ్మూర్తి,చెన్న ఉమాపతి పాల్గొన్నారు.

## సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ వచ్చేంతవరకు మా పోరాటం ఆగదు

- ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ ప్రెసిడెంట్, ఎస్ డి పి ఐ స్టేట్ కమిటీ మెంబర్, ముఫ్తీ అస్రార్ నోమానీ




మీ వార్త సెప్టెంబర్ 18 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట: సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ రైల్వే కారిడార్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో నిర్వహించిన సూర్యాపేట బంద్‌కు ముస్లిం మైనార్టీ సోదరులు సంపూర్ణ మద్దతు తెలిపారు. బంద్ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో మత పెద్దలు, మైనార్టీ నాయకులు, సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ ప్రెసిడెంట్ ముఫ్తీ అస్రార్ నోమానీ మాట్లాడుతూ.. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ రైల్వే కారిడార్ ఏర్పాటు చేసేంతవరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. సూర్యాపేట ప్రాంత అభివృద్ధి కోసం బుల్లెట్ ట్రైన్ అవసరమని, ఈ డిమాండ్ సాధించే వరకు ఉద్యమానికి మద్దతుగా నిలుస్తామని తెలిపారు. ర్యాలీలో ఓ చిన్నారి "మా ట్రైన్ మాకు రావాలి.. బుల్లెట్ ట్రైన్ మాకు కావాలి" అంటూ చేసిన నినాదాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారి నినాదాలకు ర్యాలీలో పాల్గొన్న వారు ఉత్సాహంగా స్పందించారు.
ఈ కార్యక్రమంలో మత పెద్దలు, మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని బుల్లెట్ ట్రైన్ సాధన ఉద్యమానికి తమ మద్దతును తెలిపారు.

## ఆలేరు నియోజకవర్గంలో నీళ్ల సమస్యకు త్వరలో పరిష్కారం

**మంత్రి కోమటిరెడ్డి**

శాసనసభ జీరో అవర్ లో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అడిగిన ప్రశ్నకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమాధానం ఇచ్చారు. ఆలేరు నియోజకవర్గంలో చిన్న మున్సిపాలిటీలు ఇన్కమ్ లేక ఇబ్బందులు పడుతున్నాయి. కొత్తగా ఆర్డిఓ కార్యాలయం మంజూరు చేస్తే ఆలేరు ప్రాంతానికి కేటాయిస్తామని హామీ ఇచ్చారు . ఆలేరు ప్రాంతానికి కేటాయించాలని సభ ద్వారా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్తున్నాను. యాదగిరిగుట్టకు రోజుకు లక్షమంది భక్తులు వస్తున్నారు. బ్రిడ్జ స్థానంలో రోడ్ వెడల్పు చేసేందుకు కసరత్తు జరుగుతుంది. కేంద్రం సహకారంతో పర్వత్ మాలా స్కీంలో 2రోప్ వేలు యాదగిరిగుట్ట,తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాము. నీళ్ల సమస్యపై చర్చించి త్వరలోనే పరిష్కారం చూపటం జరుగుతుందని అన్నారు.

## ఆత్మకూరులో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటన

**ఆత్మకూరు :** ఆత్మకూరులో తన పర్యటనలో భాగంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఆత్మకూరులోని వెస్ట్ ఎంపీపీఎస్ పాఠశాల ప్రాంగణంలో రూ.28.30 లక్షల వ్యయంతో నిర్మించిన భవిత భవనాన్ని చిన్నారులతో కలిసి ప్రారంభించారు. ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో రూ.53 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వనరుల కేంద్రం (ఎంఆర్సీ), ఎంఈఓ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి ఆనం వెల్లడించారు. ఆత్మకూరు మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో మంత్రి పాల్గొన్నారు.

## ఫాస్ట్ ట్రాక్ లో 22-ఏ పరిష్కారం

**ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు**

**118 జీవో ప్రకారం 19నుంచి రెగ్యులరైజేషన్**

**అసెంబ్లీలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**హైదరాబాద్:-** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసన సభలో చేసిన ప్రకటనకు అనుగుణంగా 22-ఏ కు సంబంధించిన అన్ని అంశాలను ఫాస్ట్ ట్రాక్ లో పరిష్కరించడానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు శుక్రవారం నాడు శాసనసభలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. ఇందుకు సంబంధించి జీ.ఓ.ఆర్.టి నెం. 564 ను , జారీచేసినట్లు తెలిపారు. ఈ కమిటీకి చైర్మన్ గా సిసిఎల్ఏ డి.ఎస్. లోకేష్ కుమార్ వ్యవహరిస్తారు. లా సెక్రటరీ, పాపి రెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, ఐ.జీ. రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా ఉంటారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులుగా ఆనాడు ఎల్ బి నగర్ నియోజకవర్గంలోని పలు కాలనీల్లో ఉన్న రెగ్యులరైజేషన్ సమస్యను పరిష్కరిస్తానని ఇచ్చిన హామీ మేరకు రంగారెడ్డి జిల్లాలోని ఎల్.బి. నగర్ నియోజకవర్గంలో 118 జీ.ఓ. ప్రకారం 9,700 ప్లాట్ల రేగ్యులరైజేషన్ కు సంబంధించిన మెమోను శుక్రవారం నాడు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ జీ.ఓ. ప్రకారం ఆ ప్రాంతంలో రేపటి నుంచి రెగ్యులరైజేషన్ ప్రక్రియ ప్రారంభిస్తున్నా మని, ఇది నిరంతర ప్రక్రియ. ఈ సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.
దశాబ్దాల కాలంగా అక్కడ ప్లాట్లు తీసుకొని ఇండ్ల నిర్మాణం చేసుకొని నివాసం ఉంటున్న ఇండ్ల యజమానులు 118 జీ.ఓ. ప్రకారం స్థానిక అధికారులను సంప్రదించి నిబంధనల ప్రకారం రెగ్యులరైజ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేసారుసింగరేణి ప్రాంతంలో ఇండ్ల స్థలాల రెగ్యులరైజేషన్‌కు సంబంధించి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జీవో 76ను జారీ చేశారని ఆ జీవోను అనుసరించి శనివారం నాడు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కగారి ఆధ్వర్యంలో సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి రెగ్యులరైజేషన్ ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు.

# 22ఏ భూముల సమస్యలకు చెక్!

22ఏ నిషేధిత భూములతోపాటు ఇతర భూసంబంధిత సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం కీలక అడుగేసింది. ఈ మేరకు ముగ్గురు ఉన్నతాధికారులతో కూడిన హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ ఉన్నత స్థాయి కమిటీకి సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్? కుమార్?ను ఛైర్మన్‌గా నియమించింది. న్యాయశాఖ కార్యదర్శి పాపిరెడ్డి, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్?గాంధీ హనుమంతులను సభ్యులుగా ఉండనున్నారు. దీంతోపాటు 118 జీవో బాధితులకు ప్రభుత్వం ఉపశమనం కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఎల్బీనగర్‌లో 9,700 ప్లాట్ల రెగ్యులరైజేషన్?కు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది.

**వారికి రేపటి నుంచి పట్టాల పంపిణీ**

భూ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన 12 అంశాల కార్యాచరణ ప్రణాళికకు అనుగుణంగా ముందుకెళ్తోంది. దీంతో ఇతర భూసంబంధిత సమస్యలనూ వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీని ప్రకారం ఎల్బీనగర్‌లో జీవో నంబర్118 కింద అందిన దరఖాస్తులను నెల రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం వల్ల ఆయా కాలనీల్లో నివసిస్తున్న 9,700కు పైగా కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని ప్రభుత్వం పేర్కొంది. ఈ క్రమబద్ధీకరణ ప్రక్రియ శనివారం నుంచే ప్రారంభమవుతుందని తెలిపింది. ఈ రెగ్యులరైజేషన్ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

"ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి ప్రకటించిన 12 అంశాల కార్యాచరణను 30 రోజుల్లో పరిష్కరించే దిశగా ముందుకెళ్తున్నాం. ఇందులో భాగంగా ఇవాళ మెమో జారీ చేశాం. 22ఏ కారణంగా ఎవరైతో ఇబ్బంది పడుతున్నారో, ఏ జీవో వల్ల



రెగ్యులరైజేషన్ ఇతరత్రా పెండింగ్?లో ఉన్నాయో వాటిని పరిష్కరిస్తున్నాం. 22ఏలో భాగంగా కొన్ని పనులు ఇప్పటికే కార్యరూపం దాల్చాయి. అందులో జీవో నంబర్ 118 కింద ఎల్బీనగర్‌లో 9,792 మంది ప్లాట్లు రెగ్యులరైజ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అక్కడి భూములకు సంబంధించి ఆ భూ యజమానులకు రేపటి నుంచే పట్టాల పంపిణీ చేయనున్నాం"

**సింగరేణి ఇళ్ల స్థలాలపై రేపే జీవో విడుదల**

సింగరేణి కాలనీ పరిధి ప్రాంతానికి సంబంధించిన భూ సమస్యలను కూడా పరిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ మేరకు అక్కడ జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఈ మేరకు తగిన కార్యాచరణను రూపొందిస్తామన్నారు. ఇందుకు సంబంధించి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పరిశ్రమల మంత్రి శ్రీధర్?బాబుతో ఇవాళ చర్చలు జరిపి, రేపే జీవోను విడుదల చేస్తామని ప్రకటించారు.

అదే సమయంలో సెక్షన్ 22ఏ కారణంగా హెచ్?ఎండీఏ, జీహెచ్ఎంసీ లేదా డీటీసీపీ వంటి సంబంధిత అధికారుల ద్వారా ఆమోదం పొందినప్పటికీ రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన లేఅవుట్లను క్రమబద్ధీకరించే ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లుగా ఈ లేఅవుట్ల రెగ్యులరైజేషన్? ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొంగులేటి శాసనసభ వేదికగా వెల్లడించారు.

# ఆర్టీసీలో ఎన్నికల నగారా

-మొదటిపేజీ తరువాయి

ప్రారంభం కానుంది. అక్టోబర్ 9న ఎన్నికలు జరుగుతాయని, అక్టోబర్ 26న తుది ఓటరు జాబితాను అన్ని జిల్లాల్లో విడుదల చేయనున్నట్లు నోటిఫికేషన్?లో పేర్కొన్నారు. చివరగా అక్టోబర్ 17న ఫలితాలు వెల్లడిస్తామని అధికారులు ప్రకటించారు. కాగా ఆర్టీసీలో చివరిసారిగా 2016 జులై 19న గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి.

ఆర్టీసీలో అనేక కార్మిక యూనియన్లు ఉన్నప్పటికీ ఎన్నికల్లో గెలిచిన వాటిని మాత్రమే గుర్తింపు సంఘంగా పరిగణిస్తారు. ఈ గుర్తింపు పొందిన యూనియన్లు రీజియన్, రాష్ట్ర స్థాయిల్లో పనిచేస్తాయి. ఈ రెండింటి ఎన్నికలకు కూడా వేర్వేరు బ్యాలెట్ పత్రాలను ఉపయోగిస్తారు. కార్మికుల వేతనాలు, బోనస్‌లు, కరువు భత్యం(డీఏ), సర్వీస్ నిబంధనలు, తదితర అంశాలపై సంస్థ యాజమాన్యం సర్కారుతో చర్చలు జరిపే చట్టపరమైన హక్కు ఈ గుర్తింపు సంఘానికే ఉంటుంది. కార్మికుల తరఫున ఒప్పందాలు కుదుర్చుకోవడంలో కూడా గుర్తింపు సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయి. రీజియన్?లో పనిచేసే అధికారి స్థాయి మినహాయించి మిగిలిన ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులందరూ ఓటు వేయడానికి అర్హులు.

**ప్రచారం ప్రారంభించిన సంఘాలు**

వాస్తవానికి ఈ ఎన్నికలు 2018లోనే జరగాల్సి ఉన్నప్పటికీ అప్పటి ప్రభుత్వం వీటిని నిర్వహించలేదు. అయితే ఈసారి దాదాపు 48 వేల మంది ఆర్టీసీ ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. గుర్తింపు సంఘం ఎన్నికలను పురస్కరించుకుని ఇప్పటికే పలు కార్మిక సంఘాలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. కార్మికుల సమస్యలు, వేతన సవరణ, ఉద్యోగ భద్రత వంటి అంశాలే ప్రధాన ఎజెండాగా




మారాయి. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు కార్మిక శాఖ అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తోంది.

**ఆర్టీసీ సంఘాల ఎన్నికల పూర్తి షెడ్యూల్ ఇదే**

సెప్టెంబర్ 18: ఎన్నికల షెడ్యూల్ విడుదల
సెప్టెంబర్ 21: ఎన్నికల్లో పోటీ చేయడానికి సంఘాల సమ్మతి
సెప్టెంబర్ 22: యూనియన్లకు ఓటర్ ?లిస్ట్ అందించడంతో పాటు అభ్యంతరాల స్వీకరణ ప్రారంభం
సెప్టెంబర్ 24: ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు దాఖలు చేసే అవకాశం
సెప్టెంబర్ 25: సంఘాలకు తుది ఓటర్ల జాబితా అందజేత
సెప్టెంబర్ 26: యూనియన్లకు ఎన్నికల గుర్తుల కేటాయింపు, రిటర్నింగ్ అధికారికి తుది ఓటర్ల జాబితా అప్పగింత
సెప్టెంబర్ 29: యూనియన్లకు నమూనా బ్యాలెట్ పత్రాల సమర్పణ
అక్టోబర్ 09: ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్
అక్టోబర్ 14, 15: పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్
అక్టోబర్ 17: ఫలితాల వెల్లడి

# దానం నాగేందర్‌కు హైకోర్టులో చుక్కెదురు

దానం నాగేందర్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ ఫిరాయింపుల కేసులో దానంపై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. బీఆర్ఎస్? ఎమ్మెల్యేగా ఉంటూనే కాంగ్రెస్ తరఫున సికింద్రాబాద్ నుంచి లోక్‌సభకు పోటీ చేయడం చట్టవిరుద్ధమని హైకోర్టు తేల్చిచెప్పింది. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన నాటి నుంచే ఎమ్మెల్యేగా అనర్హుడని స్పష్టం చేసింది.

ఫిరాయింపు ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. స్పీకర్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును రద్దు చేసి అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన వేర్వేరు పిటిషన్లపై హైకోర్టు ఈ మేరకు ఉత్తర్వులు వెలువరించింది. ఇద్దరి పిటిషన్లపై హైకోర్టులో ఆగస్టు 21వ తేదీన వాదనలు ముగిశాయి. సెప్టెంబర్ 16వ తేదీన ఉత్తర్వులు వెలువరించాల్సి ఉన్నప్పటికీ తీర్పు కాపీలు సిద్ధం కాకపోవడంతో సీజే ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు వెలువరించింది. ఈ రెండు పిటిషన్లపై హైకోర్టు సుదీర్ఘ విచారణ నిర్వహించింది. దానం నాగేందర్ బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ పార్టీ టికెట్ పై లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేశారని పాడి కౌశిక్ రెడ్డి తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌లో ఉన్న పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం దానంపై అనర్హత వేటు వేయాలని వాదించారు.

**దానంపై అనర్హత వేటు వేసిన హైకోర్టు**

స్పీకర్ సరైన నిర్ణయం తీసుకోకపోతే నేరుగా జోక్యం చేసుకొని ఎమ్మెల్యేపై వేటు వేసే అధికారం హైకోర్టుకు ఉందని వాదనలు వినిపించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై



వేటు వేయాలని గతంలో సుప్రీంకోర్టు కూడా పేర్కొందని వాదించారు. దానం నాగేందర్ బీఆర్ఎస్?కు రాజీనామా చేయకపోయినా ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయడంతోనే సహజంగా సభ్యత్వం పోయినట్లేనని ఏలేటి మహేశ్వర్ రెడ్డి తరఫు న్యాయవాది వాదించారు. దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేసి పార్టీ మారినప్పటి నుంచి ఆయనకు శాసనసభ నుంచి అందిన జీతభత్యాలను తిరిగి చెల్లించేలా ఆదేశించాలని వాదించారు.

దానంపై స్పీకర్ ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ సరైన ఆధారాలు లేవంటూ స్పీకర్ ట్రిబ్యునల్ ఎలాంటి చర్యలు చేపట్టకుండా మార్చి 11వ తేదీన జారీ చేసిన ఉత్తర్వులు రద్దు చేయాలని కోరారు. దానం ఇప్పటికీ బీఆర్ఎస్?లోనే ఉన్నారని శాసనసభలోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగానే కొనసాగుతున్నారని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయలేదని నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్‌రెడ్డిని దానం కలిశారని వాదించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చిన ఫోటోలను చూసి.. అపోహతోనే పిటిషన్లు దాఖలు చేశారని దానం తరఫు న్యాయవాది వాదించారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసి ఉత్తర్వులు వెలువరించింది. దానంపై అనర్హత వేటు వేస్తూ ఉత్తర్వులు వెలువరించింది.

**హైకోర్టు తీర్పుపై స్పందించిన దానం నాగేందర్**

హైకోర్టు తీర్పుపై దానం నాగేందర్ స్పందించారు. హైకోర్టు తీర్పును గౌరవిస్తున్నానని తెలిపారు. సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచన లేదని ఆయన వివరించారు. ప్రజాక్షేత్రంలోనే, ఎన్నికల్లోనే పోరాడతామన్నారు. ఎన్నికల్లో పోరాడటం తనకు కొత్త కాదని దానం వివరించారు. పోరాటాలు చేసి ఈ స్థాయికి వచ్చినవాడినని తెలిపారు.

**మిగిలిన 8 మందిపైనా అనర్హతవేటు పడేవరకు పోరాటం**

దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. సత్యమేవ జయతే అంటూ ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్?లో ట్వీట్ చేశారు. పార్టీ ఫిరాయించిన మిగతా వారికీ ఇదే పరిస్థితి పడుతుందన్నారు. ఇదే అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పందించారు. బీఆర్ఎస్ పార్టీకి విజయం లభించిందన్నారు. అమ్ముడుపోతే అనర్హత తప్పదని తాము గతంలో చెప్పామన్న కౌశిక్ రెడ్డి, హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకి చెంపదెబ్బ అని పేర్కొన్నారు. మిగిలిన 8 మందిపైనా అనర్హత వేటు పడేవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఉపఎన్నికల్లో బీఆర్ఎస్? పార్టీ జెండా ఎగరవేస్తుందని కౌశిక్?రెడ్డి తెలిపారు. అధికారం ఉందని విర్రవీగితే ఎదురుదెబ్బలు తప్పవని అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో.. చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.

## 'మాకు మరో 9.56 లక్షల ఇళ్లు కేటాయించండి'

-మొదటిపేజీ తరువాయి

కేంద్రమంత్రికి వివరించారు. వర్షాభావ పరిస్థితుల వల్ల వ్యవసాయంలో విద్యుత్ వినియోగం పెరిగిందని, ఎల్‌నినో నేపథ్యంలో తాగు నీరు, విద్యుత్ కొరత లేకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్రం సహకారం ఇవ్వాలని కోరారు.

**తెలంగాణలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం**

దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు తెలంగాణలో సన్నబియ్యాన్ని విజయవంతంగా పంపిణీ చేస్తున్నట్లు సీఎం తెలిపారు. సన్నవడ్లకు రూ.500 బోనస్?ను రైతులకు అందించి ప్రోత్సహిస్తున్నట్లు కేంద్రమంత్రికి వివరించారు. ఎల్‌నినో నేపథ్యంలో రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. 250 ఎకరాల్లో పండ్లు, కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పంట మార్పిడిపై రైతులను ప్రోత్సహించేందుకు సహకారం అందించాలని శివరాజ్‌సింగ్‌ను సీఎం కోరారు.

**హైదరాబాద్‌లో దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రుల సమావేశం**

హైదరాబాద్‌లో దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రుల సమావేశం జరుగుతుండటంతో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హైదరాబాద్‌కు వచ్చారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అచ్చెన్నాయుడు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## తెలంగాణపై ఎల్‌నినో ప్రభావం

-మొదటిపేజీ తరువాయి

కంటే తక్కువ నీటి నిల్వలు ఉన్నాయని తెలిపారు. కృష్ణా బేసిన్‌లో ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణే ఎక్కువ నీటిని వినియోగించుకుందని మంత్రి ఉత్తమ్ స్పష్టంచేశారు.

**సాగునీటి కంటే తాగునీటికి తొలి ప్రాధాన్యం**

ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా సాగునీటి కంటే తాగునీటికి ప్రభుత్వం తొలిప్రాధాన్యమిస్తోందని మంత్రి సీతక్క వెల్లడించారు. తాగునీటి అవసరాలు తీరాకే సాగుకు నీటిని విడిచిపెడుతున్నామన్నారు. అందుబాటులో ఉన్న 34 జలాశయాల్లో ఉన్న నీటిని తాగునీటి కోసం జాగ్రత్తగా వాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఎల్?నినో ప్రభావం ఎక్కువగా ఉన్న తెలంగాణను కేంద్రం ఆదుకోవాలని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. విపత్కర పరిస్థితుల్లో రాజకీయాలు పక్కనపెట్టి, రైతులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. కరువు నివారణకు చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం ప్రతిదానికి ఎల్‌నినో పేరు అని చెప్పి తప్పించుకునేందుకు చూస్తోందని ఆక్షేపించారు.

**కేంద్రం చొరవ తీసుకోవాలి**

గత ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు దుబారా చేయకుండా మిగతా ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటే, ఇప్పటికే తెలంగాణ సస్యశ్యామలంగా ఉండేదని మంత్రి ఉత్తమ్ స్పష్టంచేశారు. రాజకీయాలకు పోకుండా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ రిపేర్లు చేస్తున్నామన్న మంత్రి, వచ్చే వర్షాకాలం నాటికి వాటిని అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. తుమ్మిడిహెట్టి నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించేలా కేంద్రం చొరవ తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కోరారు.

## ఎరక్కపోయి... ఇరుక్కుపోయిన గులాబీ



హైదరాబాద్ : రాజకీయాల్లో ప్రత్యర్థిని ఇరుకున పెట్టేందుకు వేసే ప్రతి వ్యూహం ఆచితూచి ఉండాలి. ఏమాత్రం గురి తప్పినా లేదా మన రికార్డుల్లోనే లోపాలున్నా. అది కాస్తా రివర్స్ అయి స్వయంకృతాపరాధంగా మారుతుంది. ప్రస్తుతం తెలంగాణలో భారత్ రాష్ట్ర సమితి పరిస్థితి అచ్చం చెట్టు కొట్టి నెత్తిన వేసుకున్నట్లే తయారైంది. రిజిస్ట్రేషన్ల శాఖలో నిషేధిత జాబితా అంశాన్ని పట్టుకుని, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజల ఆస్తులు ప్రమాదంలో పడ్డాయంటూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించాలని బీఆర్ఎస్ అగ్రనాయకత్వం భావించింది. దాదాపు కోటి ఎకరాలకు పైగా భూములు 22ఏ జాబితాలోకి వెళ్లాయని తీవ్రస్థాయి ప్రచారం చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలోకి నెట్టాలని చూసింది.ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని వేసిన ఎత్తుగడ చివరకు తమ మెడకే చుట్టుకున్నట్టయింది గులాబీ పార్టీ పరిస్థితి. సాంకేతిక కారణాలతో రిజిస్ట్రేషన్ల శాఖలో సెక్షన్ 22ఏ కింద నమోదైన కొన్ని భూముల సమస్యను పట్టుకుని, కాంగ్రెస్ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ప్రజావ్యతిరేకతను మూటగట్టాలని బీఆర్ఎస్ తీవ్ర ప్రయత్నం చేసింది. ప్రభుత్వం ప్రజల ఆస్తులను లాక్కుంటోందంటూ క్షేత్రస్థాయిలో భయాందోళనలు సృష్టించేందుకు పార్టీ శ్రేణులు వ్యూహాత్మకంగా ముందుకొచ్చాయి. అయితే, ప్రభుత్వం ఎదురుదాడి చేయకుండా అత్యంత వేగంగా స్పందించడంతో బీఆర్ఎస్ వేసిన తొలి అడుగులోనే పట్టు తప్పింది.సాంకేతిక లోపం వల్ల కొద్దిమంది రైతులు, భూయజమానులకు మాత్రమే ఈ ఇబ్బంది ఎదురైందని గుర్తించిన రేవంత్ రెడ్డి సర్కార్, ఏమాత్రం మొండిపట్టుకు పోకుండా బహిరంగంగా వివరణ ఇచ్చింది. సంబంధిత శాఖ మంత్రి ప్రజలకు అసౌకర్యం కలిగినందుకు చింతిస్తూ, రికార్డులను వెంటనే సరిచేయాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. రోజుల వ్యవధిలోనే సమస్య పరిష్కారం కావడంతో రైతులు, సామాన్యుల్లో ఆందోళన సద్దుమణిగింది. దీంతో ప్రభుత్వాన్ని కార్నర్ చేయాలన్న ప్రధాన ప్రతిపక్షం వ్యూహం ప్రజల్లో పెద్దగా పనిచేయకుండా పోయింది.సమస్య పరిష్కారమైనా బీఆర్ఎస్ నాయకులు అదే అంశాన్ని పదేపదే ప్రస్తావిస్తూ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకోవడంతో, కాంగ్రెస్ నాయకత్వం రక్షణాత్మక ధోరణి వీడి తీవ్ర ఎదురుదాడికి దిగింది. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అమల్లోకి తెచ్చిన ధరణి పోర్టల్ వెనుక జరిగిన అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు, కొందరు పెద్దలకు అనుకూలంగా జరిగిన మార్పుల చిట్టాను ప్రభుత్వం బయటపెట్టడం ప్రారంభించింది. ధరణి రూపకల్పన, నిర్వహణలో ఉన్న లొసుగులను రేవంత్ రెడ్డి వరుస ఆధారాలతో ప్రజల ముందుంచడంతో రాజకీయ విమర్శల దిశ ఒక్కసారిగా మారిపోయింది.ఈ పరిణామాల క్రమంలోనే కేసీఆర్ కుటుంబానికి చెందిన వ్యవసాయ క్షేత్రాలు, స్థిరాస్తుల విస్తరణ, వాటి రికార్డుల నమోదుపై ప్రభుత్వం తీవ్రస్థాయి ఆరోపణలు గుప్పించింది. అధికారంలో ఉన్న సమయంలో ఆస్తుల సమీకరణ ఎలా జరిగింది, ధరణి నిబంధనలు వీరికి ఎలా అనుకూలంగా మారాయనే అంశాలపై లెక్కలు బయటకు తీయడంతో వ్యవహారం వ్యక్తిగత ఆస్తుల వివాదంగా మారింది. దీంతో ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో సామాన్యుల 22ఏ భూముల కంటే కేసీఆర్ కుటుంబ భూములు, ఫామ్‌హౌస్‌లు, వాటి చట్టబద్ధతపైనే విస్తృత చర్చ మొదలైంది. ప్రజా సమస్యలపై పోరాడి మైలేజ్ పొందాలనుకున్న బీఆర్ఎస్, అంతిమంగా తమ సొంత రికార్డులపైనే ప్రశ్నలు లేవనెత్తే పరిస్థితి తెచ్చుకుంది. కాంగ్రెస్ సర్కారును ఇరుకున పెడదామనుకున్న ప్రయత్నం కాస్తా, గత పదేళ్ల నిర్ణయాలు మరియు అధినేత ఆస్తులపై ప్రజాక్షేత్రంలో విచారణ తరహా చర్చకు దారితీసింది. రాజకీయంగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచబోయి, తామే చెట్టు కొట్టి మీద వేసుకున్న చందంగా బీఆర్ఎస్ ఆత్మరక్షణలో పడిపోయింది.

# కిరణ్ అబ్బవరం నిర్మాతగా హతః.. ఆసక్తిగా టీజర్



కిరణ్ అబ్బవరం హీరోగా మాత్రమే కాదు.. నిర్మాతగానూ ఇండస్ట్రీలో రాణిస్తున్నారు. ఇప్పటికే తన బ్యానర్‌లో తిమ్మరాజుపల్లి టీవీ సినిమాతో నిర్మాతగా మారారు. తాజాగా తన క ప్రొడక్షన్స్ నిర్మాణంలో మరో సినిమా వచ్చేస్తోంది. ఈ సారి థ్రిల్లర్ జానర్‌లో మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్. కుష్లు మద్దాల, రెహ్మాన్, నమ్రిత ఎంవీ, తనూజ పుట్టస్వామి కీలక పాత్రల్లో వస్తోన్న థ్రిల్లర్ మూవీ హతః. ఈ సినిమాకు అనుష్ గోరాక్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్ రిలీజ్ చేశారు. ఈ టీజర్‌లోని సన్నివేశాలు చూస్తుంటే హారర్ థ్రిల్లర్‌గానే తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఈ మూవీని దీపావళి కానుకగా నవంబరు 6న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ విషయాన్ని అఫీషియల్‌గా ప్రకటించారు. కాగా.. ఈ సినిమాకు జేసిన్ జార్జ్ సంగీతమందిస్తున్నారు.




# సీఎం విజయ్ కుమారుడి దర్శకత్వంలో సందీప్ కిషన్.. 'సిగ్మా' ట్రైలర్ విడుదల

యంగ్ హీరో సందీప్ కిషన్ నటిస్తున్న తాజా చిత్రం 'సిగ్మా'. ఈ సినిమా తెలుగు ట్రైలర్‌ను శుక్రవారం విడుదల చేశారు. యాక్షన్, అడ్వెంచర్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి తమిళనాడు సీఎం విజయ్ కుమారుడు జేసన్ సంజయ్ దర్శకత్వం వహించడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. దర్శకుడిగా జేసన్‌కు ఇదే తొలి చిత్రం కావడంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. విడుదలైన ట్రైలర్‌ను బట్టి ఇదొక స్టైలిష్ యాక్షన్, ట్రెజర్ హంట్ మూవీ అని స్పష్టమవుతోంది. భారీ యాక్షన్ సన్నివేశాలు, ఛేజింగులు, నిధి అన్వేషణకు సంబంధించిన విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. యాక్షన్, అడ్వెంచర్‌తో పాటు కాస్తంత హాస్యం కూడా జోడించినట్లు ట్రైలర్ సూచిస్తోంది. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన కథానాయికగా ఫరియా అబ్దుల్లా నటిస్తోంది. రాజు సుందరం, సంపత్ రాజ్, శివ్ పండిట్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ పూర్తయినట్లు చిత్రబృందం ప్రకటించింది. గతేడాది డిసెంబర్‌లో విడుదలైన టీజర్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన 'సిగ్మా', ఇప్పుడు ట్రైలర్‌తో అంచనాలను మరింత పెంచింది. తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా పంపిణీ హక్కులను ప్రముఖ సంస్థలైన మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ (కోస్తాంధ్ర, తెలంగాణ), ఎస్వీఆర్ సినిమా (సీడెడ్) దక్కించుకోవడం విశేషం.

# 'రాకా'పై పెరుగుతున్న ఆసక్తి.. '37' తర్వాత మరో క్రిప్టిక్ టీజర్!

అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సైన్స్ ఫిక్షన్ మూవీ 'రాకా'పై ఆసక్తి మరింత పెరుగుతోంది. సినిమా కథ, పాత్రలకు సంబంధించిన వివరాలను మేకర్స్ ఇప్పటికీ రహస్యంగానే ఉంచుతున్నారు. తాజాగా మరో క్రిప్టిక్ టీజర్‌ను విడుదల చేయడంతో అభిమానుల్లో కొత్త చర్చ మొదలైంది. సన్ పిక్చర్స్ విడుదల చేసిన ఈ వీడియోలో.. "అసాధ్యంగా అనిపించిన దానిని దాటి.. ఊహించడానికి ధైర్యం చేశాం. దాన్ని ఆర్కైవ్ చేయడానికి ధైర్యం చేశాం. రాకా: ఏ గ్లోబల్ ట్రయంఫ్" అంటూ క్యాప్షన్ ఇచ్చారు. అయితే 'గ్లోబల్ ట్రయంఫ్' అంటే ఏంటి? సినిమాకు సంబంధించిన ఏ అంశాన్ని ఇది సూచిస్తోంది? అనే విషయాలను మాత్రం వెల్లడించలేదు. ఒకరోజు ముందు మేకర్స్ విడుదల చేసిన '37' అనే సంకేతం కూడా ఇప్పటికే సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు 'గ్లోబల్ ట్రయంఫ్' అనే మరో క్లూతో అసలు కథేంటన్న ఆసక్తిని మరింత పెంచారు. 'రాకా' రెండు కాలాల్లో సాగే కథగా తెలుస్తోంది. ఆధునిక కాలానికి సంబంధించిన కథలో మృణాల్ ఠాకూర్ కీలక పాత్రలో కనిపించనున్నారు. పురాణ వైదిక కాలానికి సంబంధించిన భాగంలో దీపికా పదుకొణె, జాన్వీ కపూర్, రష్మిక మందన్న నటిస్తున్నట్లు సమాచారం. దీపిక ఓ గర్భిణి పాత్రలో కనిపించనున్నట్లు గతంలో కథనాలు వచ్చాయి. రష్మిక ఆమెకు మార్గదర్శిగా, రక్షకురాలిగా కనిపిస్తారని సమాచారం. జాన్వీ గిరిజన రాణి పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రం అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్‌కు తొలి సినిమా. షారుక్ ఖాన్ కూడా అంతర్జాతీయ షెడ్యూల్‌లో కీలక అతిథి పాత్ర కోసం షూటింగ్‌లో పాల్గొననున్నట్లు సమాచారం. అయితే '37'కు 'గ్లోబల్ ట్రయంఫ్'కు ఉన్న సంబంధం ఏంటన్నది మాత్రం మేకర్స్ ఇంకా వెల్లడించలేదు.







# ఉపేంద్ర బర్త్‌డే స్పెషల్.. 'జాంబీ రెడ్డి 2' నుంచి రియల్ స్టార్ ఫస్ట్ లుక్ రిలీజ్!

కన్నడ రియల్ స్టార్ ఉపేంద్ర పుట్టినరోజు సందర్భంగా టాలీవుడ్ మోస్ట్ అవేటెడ్ సీక్వెల్ 'జాంబీ రెడ్డి 2' నుంచి మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాకు సంబంధించిన ఉపేంద్ర ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా, ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ పోస్టర్ తెగ వైరలవుతోంది. ప్రపంచాన్ని తలకిందులు చేసేందుకు రియల్ స్టార్ సిద్ధమవుతున్నారంటూ చిత్రబృందం విడుదల చేసిన ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ఇప్పటివరకు వెండితెరపై ఎన్నడూ చూడని సరికొత్త, వైవిధ్యమైన అవతార్‌లో ఉపేంద్ర కనిపించబోతున్నారని మేకర్స్ తెలిపారు. ఆయన పాత్రలో కనిపించే మ్యాడ్‌నెస్, మరియు మాస్ కలగలిసిన సరికొత్త ఫ్లేవర్ ప్రేక్షకులను ఖచ్చితంగా షాక్‌కు గురిచేసేలా ఉంటుందని యూనిట్ పేర్కొంది. సూపర్‌హీరో తేజ సజ్జాతో కలిసి ఉపేంద్ర స్క్రీన్ షేర్ చేసుకోబోతుండటం ఈ సినిమాకు ప్రధాన హైలైట్ కానుంది. వీరిద్దరి కలయికలో వచ్చే మాస్ రచ్చ ఎలా ఉండబోతుందనే ఆసక్తి ప్రస్తుతం సర్వత్ర నెలకొంది. మొత్తానికి 'జాంబీ రెడ్డి 2' తో రాబోతున్న ఈ నెక్ట్స్ లెవెల్ మ్యాడ్‌నెస్ కోసం ప్రేక్షకులు, అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు.



# మగాళ్లు జిందాబాద్.. శ్రీనందు టైటిల్ రివీల్

టాలీవుడ్ హీరో శ్రీనందు, లక్ష్మీ ప్రధాన పాత్రల్లో వస్తోన్న మూవీ మగాళ్లు జిందాబాద్. ఈ సినిమాకు నారా ప్రవీణ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని గోల్డెన్ ఆర్క్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రసాద్ భాస్కర్ల, చైతన్య వంగవరపు నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ టైటిల్ చూస్తుంటే మగాళ్ల జీవితాల నేపథ్యంలోనే కథ ఉండనుందని తెలుస్తోంది. ఈ చిత్రాన్ని ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నట్లు పోస్టర్స్ చూస్తుంటే అర్థమవుతోంది. ఈ చిత్రంలో వైవా హర్ష, వెన్నెల కిశోర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు శ్రీచరణ్ పాకాలా, మదిన్ ఎస్కే సంగీత దర్శకులుగా వ్యవహరిస్తున్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512